నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం
30 మే
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

## ఇసుక త్రవ్వకాలు జరగకుండా నిరంతర నిఘా

- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశం
- నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు అమలు చేయాలి
- పోలీస్, రెవెన్యూ అధికారుల తనిఖీలు అవసరం



8 లో

## ఓట్ల లెక్కింపు సజావుగా జరగాలి

- కేంద్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్
- అధికారులకు ఆదేశాలు జారీ



4 లో

# పోస్టల్ బ్యాలెట్ కిరికిరి !

ఈసారి సార్వత్రిక ఎన్నికల పోరు ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలు నియోజకవర్గాల్లో హెూరా హెూరీ పోరు సాగినట్లు ఎన్నికల విశ్లేషకులు భావిస్తున్నారు. ఇలాంటి తరుణంలో పోస్టల్ బ్యాలెట్లు కీలకంగా మారనున్నాయి . దీంతో పోటీలో ఉన్న వైకాపా, తెదేపా అభ్యర్థులు మునుపెన్నడూ లేని విధంగా పోస్టల్ బ్యాలెట్ లపై దృష్టి పెట్టారు. రాజకీయ పార్టీ నాయకులు పోలింగ్ సమయంలో పోస్టల్ బ్యాలెట్ లను కూడా పెద్ద ఎత్తున కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. విశేషమేమిటంటే ఇక్కడ ఓటు ఉంది దూర ప్రాంతంలో నివాసం ఉంటున్న ఓటర్లను కూడా స్వగ్రామానికి రప్పించి మరీ ఓటు చేయించారు. వీరు ఓటు వేయటానికి వచ్చి వెళ్ళేందుకు అవసరమైన రవాణా చార్జీలను కూడా అభ్యర్థులే భరించారు. దీనివల్ల ఈసారి పెద్ద ఎత్తున పోలింగ్ జరిగింది. పోస్టల్ బ్యాలెట్ లను మును పెన్నడూ లేని విధంగా ఉద్యోగులు విశేషంగా ఉపయోగించుకున్నారు. ఇదిలా ఉండగా నియోజకవర్గాల్లో ఈసారి ప్రతి ఓటు కీలకంగా మారడంతో లెక్కింపు సమయంలో ప్రతి పోస్టల్ బ్యాలెట్ పై దృష్టి పెట్టేలా అభ్యర్థులు ఏజెంట్లను నియమించుకుంటున్నారు. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పై వివాదం నడుస్తోంది. ఈ వివాదాన్ని ఎన్నికల కమిషన్ ఎలా పరిష్కరిస్తుందో వేచి చూడాల్సిందే...

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- హోరా హోరీ పోరులో కీలకం
- పెద్ద ఎత్తున పోస్టల్ బ్యాలెట్ల వినియోగం
- ప్రతి ఓటు పై దృష్టి పెట్టిన అభ్యర్థులు
- ఓటు కొనుగోలులో కూడా పోటీపడ్డ పార్టీలు




ప్రతీ ఒక్క ఓటూ కీలకం అవుతుందని సర్వేల అంచనాలు చెబుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో కనీసంగా ఆరు నుంచి నుంచి ఏడు నియోజకవర్గాలలో కేవలం వేయి అయిదు వందల ఓట్ల తేడాతో ఫలితం డిసైడ్ అవుతుందనీ అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రవ్యాప్తంగా . మరో పాతిక నుంచి ముప్పయి అసెంబ్లీ నియోజకవర్గాలలో వేయి నుంచి రెండు వేల లోపు మెజారిటీలతో గెలుపు ఓటములను శాసిస్తుంది. అంటే దాదాపుగా నలభై అసెంబ్లీ నియోజకవర్గాలలో క్లోజ్ ఫైట్ సాగుతోంది అన్నది అర్థం అవుతోంది కదా . ఇక ఇపుడు పోస్టల్ బ్యాలెట్ విషయానికి వద్దాం. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఈసారి ఏకంగా నాలుగు లక్షలకు పైగా జరిగింది. అంటే సగటున ప్రతీ నియోజకవర్గంలో మూడు వేలకు తక్కువ కాకుండా ఈ ఓటింగ్ ప్రభావం ఉంటుంది అన్న మాట. మరి ఈ ఓటింగులో ఏ పార్టీకి ఎక్కువ

మిగతా 3వ పేజీలో

# బోర్ కొట్టేస్తోంది బాస్..!



- పరేషాన్ చేస్తున్న సర్వేలు
- జోకులుగా మారుతున్న జోష్యాలు
- గడువు సమీపించే కొద్దీ అభ్యర్థుల్లో టెన్షన్

ఓట్ల లెక్కింపు గడువు సమీపించే కొద్దీ అభ్యర్థుల్లో టెన్షన్ పెరిగిపోతోంది. గెలుపు ఓటములపై చెబుతున్న జోష్యాలు జోకుల్లా మారిపోయాయి. సర్వేలు పరేషాన్ చేస్తున్నాయి. వీటిని విని విని అభ్యర్థులకు బోర్ కొడుతోంది. ఘడియకో జోస్యం, గంటకో సర్వే బయటకు రావడంతో అభ్యర్థుల్లో టెన్షన్ శ్వాస పెరిగిపోతోంది. కొద్దిసేపు ఆ పార్టీ గెలుస్తుందని, మరికొద్ది సేపు ఈ పార్టీ గెలుస్తుందనీ లెక్కలు వేసుకుంటున్నారు. సర్వేలు , జోష్యాలతో మెదడు తినేస్తున్నారని కొంతమంది అభ్యర్థులు లోలోన మదన పడిపోతున్నారు.

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

వాళ్ళు గెలుస్తారు అని కాసేపు, కాదు వీరే గెలుస్తారు అని మరికాసేపు. ఇలా సర్వేలతో పరేషన్ చేస్తున్నారు. అవును నిజంగా బోర్ కొడుతోంది. ఎంతలా అంటే రాజకీయమే శ్వాసగా పీల్చే వారికి కూడా అని అంటున్నారు. దేని మీద అంటే సర్వేల మీద సర్వేల పేరుతో వచ్చే కుహనా జోస్యాల మీద అని అంటున్నారు. ఏపీలో ఎన్నికలు జరిగాయి. ఫలితాలకు మాత్రం నాలుగు రోజులు మాత్రమే గడువుంది. . సరే అనుకుని భారంగా దాన్ని మోస్తున్న రాజకీయ పిపాసకులకు అభిమానులకు ఘడియకో జోస్యం గంటలో సర్వే మెదడుని తినేస్తున్నాయి.వాళ్ళు గెలుస్తారు అని

మిగతా 3వ పేజీలో

# ఉచితాలు తప్పు..! హామీలు ఒప్పు...!!

ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఉచిత పథకాలపై ఇస్తున్న హామీలు పెద్ద ఎత్తున చర్చకు దారి తీస్తోంది. ఉచితాలు తప్పు... హామీలు కరెక్ట్ అనే నినాదం తెరపైకి వస్తోంది. ఓట్లను కొల్లగొట్టి ఓటర్లను మభ్యపెట్టి అధికారంలోకి రావటానికి ప్రాంతీయ పార్టీలు వేస్తున్న వలగా వీటిని నిపుణులు, మేధావులు పరిగణిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి కొన్ని ప్రాంతీయ పార్టీలు ఈ ఉచితాలను నెరవేరుస్తుండగా మరికొన్ని ప్రాంతీయ పార్టీలు కొన్నింటిని అమలు చేసి మరికొన్నింటికి తిలోదకాలిస్తున్నాయి. ఉచిత హామీలు ఇచ్చి ఓట్లు దండుకోవడం ఆ తరువాత వాటిని గాలికి వదిలేయడం కూడా ఓటర్లను దగా చేసినట్టుగానే పరిగణించాల్సి వస్తోంది. ఇప్పుడు ఉచిత పథకాల హామీల సరసన జాతీయ పార్టీగా భావిస్తున్న కాంగ్రెస్ కూడా చేరిపోయింద.న.టంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గ్యాస్ బండలు ఉచితం, మహిళల ఖాతాల్లో ఉచితంగా డబ్బు జమ వంటివి రాష్ట్ర ఆర్థిక స్థితిని దెబ్బతిస్తాయనటంలో. అతిశయోక్తి లేదు. ఉచితలపై గతంలో భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా ఫైర్ అయింది. వీటిపై వివరణ ఇవ్వాలని కూడా అప్పట్లో రాజకీయ పార్టీలను కోరింది..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- మ్యానిఫెస్టోలపై జోరుగా చర్చ
- ఉచిత హామీలు ఎంతవరకు సమంజసం
- ఓట్లు రాబట్టుకునేందుకు ప్రాంతీయ పార్టీల యత్నం

మేనిఫెస్టోలపై సుప్రీంకోర్టు రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఇస్తున్న మేనిఫెస్టోల గురించి.. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ సాగుతున్న

మిగతా 3వ పేజీలో

APPSC TSPSC పరీక్షల ప్రత్యేకం

# స్టడీ హాళ్లలో...స్టడీ....?

**ఈ కాన్సెప్ట్‌లో బిట్లు వస్తాయి అని చెప్పేవారెవరూ ఉండరు. మనకై మనకు ఎదురుగ ఒక చిన్న చెక్కపెట్టె. అందులోనే బుక్స్ పెట్టుకోవాలి, తాళం వేసుకోవాలి. కట్టే నెలవారీ ఫీజులోనే ఉచిత వైఫై మరియు దినపత్రికలు. చేతిలో నిరంతరం స్మార్ట్ ఫోన్. ఎవరిలోకం వారిది. కూర్చొని చదివినా వారిదే బాధ్యత. చదవకపోయినా వారిదే బాధ్యత. అంతిమంగా బాగుపడేది లేదా పడనిది వారే..!**


ఇదంతా దేనిగురించో మీకు తెలిసిపోయే ఉండాలి. అదేనండీ స్టడీహాళ్ళు. గత ఐదారేళ్ళ నుండి పోటీ పరీక్షల ప్రిపరేషన్‌లో వచ్చిన కొత్త మార్పు స్టడీహాళ్ళ సంస్కృతి. స్టడీహాళ్ళు పెట్టేవారు డబ్బుగలిగినవారయి ఉంటే చాలు. మరే అదనపు అర్హతలు వారికి అవసరం లేదు. ఎ.సి.లు ఏర్పాటు చేసి దానికి తగినట్టుగా నెలకు 1800 నుండి 2000 వరకు వసూలు చేస్తుంటారు.

**స్టడీహాళ్ళు ఎవరికి అవసరం ...?**

సాధారణంగా స్టడీహాళ్ళు ఎవరికి అవసరం అంటే ఇంటిలో గంటల తరబడి చదవటానికి అవకాశం లేని వారికి అవసరం. కోచింగ్‌లు తీసుకొని కోచింగ్ పూర్తయిన అనంతరం ఆ కోచింగ్‌లో చెప్పిన మేటర్‌ని రివీల్ చేసుకోవటానికి స్టడీహాల్ అవసరం. ఎక్కువగా నిశబ్దాన్ని కోరుకునే వారికి స్టడీహాళ్ళు అవసరం. అంతేకాని ఒకపక్క సిటీలో ఉండటానికి రూం తీసుకొని మళ్ళీ స్టడీహాల్ తీసుకోవడం అనేది, ఒకేసారి రెండు రూంలకి రెంట్ కట్టడం లాంటిదేమో చూడండి. అలాగే పోటీ పరీక్షల రంగంలోనికి ఫ్రెష్‌గా వచ్చినవారు కనపడే పుస్తకాల షాపులో నాలుగు పుస్తకాలు కొనుక్కొని స్టడీహాల్‌లో చదివేద్దాములే! చాలులే, జాబ్ కొట్టేద్దాంలే! అనుకోవడం ఖచ్చితంగా అత్యాశే అవుతుంది. కొంతమంది చెపుతుంటారు 'అసలు మేము ఎవరివద్దా కోచింగ్ తీసుకోలేదు, జాబ్ కొట్టేశాం' అని. ఇది అతిశయోక్తి కాకపోతే ఏమిటి? మేము జాబ్ కొట్టాం కాబట్టే మేము ఏమి చెప్పినా పరవాలేదు! అనుకోవడం కాదు కదా! విలువిద్యను నేర్చుకున్న ఏకలవ్యుడు కూడా ద్రోణాచార్యుడి మట్టిబొమ్మను గురువుగా భావించిన సంస్కృతి మనది. గురువులు అ,ఆలు నేర్పకుండానే హైస్కూలులో రకరకాల సబ్జెక్టులు గురువులు చెప్పకుం డానే విషయ గ్రహణం జరిగిందా? చెప్పండి. ఇలా చెప్పే వాళ్ళు ఇంత పెద్దవారయ్యారా? కాకపోతే సరైన గురువుని ఎంచుకోవడంలోనే విజయం దాగి ఉన్నది.

**స్టడీహాల్ సర్వస్వమా......?**

పోటీ పరీక్షలకి ప్రిపేరవుతున్న ఉద్యోగార్థులలో మరోవాదం కూడా ఉంది. కోచింగ్ తీసుకుంటే సమయం వేస్ట్ అవుతుంది కాబట్టి వాళ్ళూ, వీళ్ళు చెప్పిన నాలుగు పుస్తకాలు కొనేసి ఒక స్టడీహాల్‌లో చేరిపోయి చదివేయడం. దీనివల్ల ఆ రిక్రూట్‌మెంట్‌కి మీరు అందుకోలేక పోతున్నారనేది మీకు తెలియడం లేదు. నాలుగు పుస్తకాలు కొనేసి ఏ గురువూ పాఠం వినకుండా మీరు కనక ప్రిపరేషన్ ప్రారంభిస్తే జాబ్ కొట్టడానికి పంచవర్ష ప్రణాళికే పడుతుంది. ఇంకా ఎక్కువ కాలమే పట్టవచ్చు. ఎందుకంటే నేటి ప్రభుత్వాలు ఏ పుష్కరానికో నోటిఫికేషన్‌లు ఇస్తున్నాయి. అలాంటపుడు పడిన నోటిఫికేషన్‌లోనే ఒక జాబ్ కొట్టుకొని వెళ్ళిపోవాలా లేదా? అంతా మనం చదివేయవచ్చులే, ఆ.... ఏమీ కాదు, మొన్న కోచింగ్ అవసరం లేదని సదరు ఆ



విజేతలు చెప్పారుగా అనుకుంటే పుష్కరకాలం పట్టవచ్చునేమో చూడండి.

**ఒక్కో ఉద్యోగార్థి థాట్ ప్రాసెస్ ఒక్కో రకం....**

పోటీపరీక్షల ప్రిపరేషన్‌లో ఒక్కో ఉద్యోగార్థికి ఒక్కో రకంగా థాట్ ప్రాసెస్ ఉంటుంది. అతను లేదా ఆమె థింక్ చేసే విధానం కూడా వేరేగా ఉంటుంది. వారిలాగానే మనం కూడా అంటే కుదరదు.

**ఆన్‌లైన్ లైవ్ క్లాసులు ....**

కోచింగ్ సిస్టమ్ కూడా కరోనా తదుపరి పూర్తిగా మారిపోయింది. హాఫ్‌లైన్ క్లాసులు పోయి ఆన్‌లైన్ లైవ్ క్లాసులు వచ్చేసాయి. మనం అమెరికాలో ఉన్నా ఆముదాలవలసలో ఉన్నా ఇంట్లో కూర్చుని వినేయవచ్చు. రికార్డు క్లాసులు రాసుకోవచ్చు. ఆ మాత్రం వినడానికి కూడా ఓపిక లేకపోతే పోటీపరీక్షల్లో మనం ఎలా రాణించగలం.

**మీరు అసలు చూడాల్సింది వీటిని....**

యూట్యూబ్‌లో అయితే ఐదు నిమిషాలు, షార్ట్‌లో అయితే 50సెకన్లు, రీల్స్ అయితే ఒక నిమిషం అనే పరుగుపందెంలో మనం ఉన్నాం. ఓపిక తగ్గటల్లా! ఈ తగ్గడం అనే మానసిక భావన నుండి బయట పడాలి. అదిగో నోటిఫికేషన్, ఇదిగో రిజల్ట్స్ అని యూట్యూబ్‌లో చెబితే వేలమంది చూస్తారు. కానీ యూట్యూబ్‌లో ఉచితంగా విలువయిన పాఠం చెపితే ఐదువేల మంది లేదా పదివేలమందికి తక్కువ చూస్తారు. కానీ మీరు అసలు చూడాల్సింది, చదవాల్సింది పాఠం కదా! కబుర్లు కాదు కదా అని గ్రహించగలరు. అందుకని కొందరు యూట్యూబర్లు థంబ్ నెయిల్ ఒకటి పెడతారు, లోపల మేటర్ వేరే చెబుతారు. ఇవన్నింటినీ ఈవారం నేనెందుకు చెబుతున్నానంటే కొన్ని సాధించాలంటే కొన్నింటిని వదిలించుకోవాలి. అనుభవాలు రెండు రకాలు. ఒకటి, పెద్దలు అనుభవం గలిగిన వాళ్ళు చెపినపుడు లేదా ఇలా రాసినపుడు గ్రహించగలగాలి. రెండు స్వీయ అనుభవం. పోటీపరీక్షల్లో స్వీయ అనుభవం పొందాలంటే రెండు లేదా మూడు నోటిఫికేషన్లు పోగొట్టుకోవాలి. దీనికన్నా మొదటిదే బెటర్ కదా!

**ఒక పుస్తకం, ఒక ఫ్యాకల్టీ పాఠం చాలు ...**

ఇక పుస్తకాల సంగతి. మన హైదరాబాద్ అశోక్ నగర్ మధ్య నిలబడి ఒక చిన్నరాయి విసిరితే ఏదో ఒక పుస్తకం షాపుపై పడుతుంది. అన్ని పుస్తకాల షాపులున్నాయి. ఉద్యోగార్థులు వాటిల్లోకి వెళ్ళేది మరియు అవసరం ఉన్నా లేకపోయినా ఖర్చులకి పెట్టుకున్న డబ్బులు సైతం ఫణంగా పెట్టి పుస్తకం కొనేయడం జరుగుతుంది. ఒక పుస్తకం, ఒక ఫ్యాకల్టీ పాఠం చాలు అంటే వినరు. ఎంత చెప్పినా వినరు. ఒక పుస్తకాన్ని అది కూడా కోచింగ్ తర్వాత సమయాన్ని బట్టి వీలయినన్ని ఎక్కువసార్లు రిఫర్ చేయాలి. అంతేకాని పది పుస్తకాలని కాదు అనేది ఎప్పుడు అర్థం చేసుకుంటారు? అప్పుడెప్పుడో కందుకూరి వీరేశలింగం గారు చెప్పారట. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కాని ఒక మంచి పుస్తకాన్ని కొని చదువు అని. ఆ రోజుల్లో ఆయన కూడా ఒక మంచి పుస్తకం, పనికివచ్చే పుస్తకం చదవమన్నారు కానీ విపరీతంగా కాదు.

**అనుభవం కలిగిన వారి సలహాలు తీసుకోవాలి....**

పోటీ పరీక్షలకి సీరియస్‌గా ప్రిపేరయ్యేవారు తోటివారి సలహాలు అసలు తీసుకోవలసిన అవసరం లేదు. అనుభవం కలిగిన వారి సలహాలు తీసుకోవాలి. ఇక్కడ అనుభవం అంటే రెండుమూడుసార్లు పరీక్షలు రాసినవారు కాదు, గురువులు. అదేనండి జైనంలో తీర్థాంకరులు అని ఉంటారు. అలాంటివారు.

**ఫ్రెషర్స్ జాగ్రత్తగా ఉండాలి...**

పోటీ పరీక్షల ప్రిపరేషన్‌లో ఎక్కువగా ఫ్రెషర్స్ దెబ్బతింటున్నారు. వాళ్ళకి తెలియదు, చెపితే అర్థం కాదు. వారి తల్లిదండ్రులు తమ కష్టాన్ని డబ్బులుగా మార్చి బిడ్డల కొరకు లక్షల రూపాయలు సివిల్స్ కోచింగ్‌ల పేరిట ధారపోస్తున్నారు. ఒకరకంగా మీడియా కూడా తప్పుదోవ పట్టించటం బాధాకరం. లక్షల ఫీజు చెల్లించి గట్టిగా నెలరోజులు కూడా క్లాసులకి వెళ్ళకుండా (బాగుంటేగా వెళ్ళేది) స్టడీ హాళ్ళతో సర్దుకుంటున్న అబ్బాయిలు, అమ్మాయిలను నేను చూస్తున్నాను. ఇందులోనూ అమ్మాయిలే ఎక్కువగా సఫర్ అవుతున్నారు.

**ఈ రెండే ముఖ్యమైనవి..**

పోటీపరీక్షల ప్రిపరేషన్ ప్రయాణంలో ప్రమాణాలు రెండే. ఒకటి మంచి ఫ్యాకల్టీ క్లాసులు, రెండు మంచి స్టాండర్డ్ పుస్తకాలు. ఇక చదవటానికి ప్రదేశం అంటారా? స్టడీహాళ్ళే అవసరం లేదు. గుడి దగ్గర, బడి దగ్గర, ఊరిలో బావి దగ్గర, చేను దగ్గర, చెలక దగ్గర, వేపచెట్టు కింద, పంచాయితీ ఆఫీసు దగ్గర, ఊరి పొలిమేరల్లోని పోలేరమ్మ తల్లి దేవాలయం చెంతన ఎక్కడ యినా చదువుకోవచ్చు. ర్యాంకర్లందరూ ఇలా చదివినే వారే. ఒకటి లేదా రెండు వాటర్ బాటిల్స్ పెట్టుకోవాలి. తాగుతుండాలి మరియు చదువుతుండాలి. మన ఇంటిపైన ప్రకృతి ఇచ్చిన చల్లటి గాలిలో కూర్చొని దూరంగా కనపడుతున్న పచ్చటిపొలాల మధ్య పురాతన దేవాలయాన్ని చూస్తూ చదవడం ప్రారంభిస్తే ఇన్ని సృష్టించిన ఆ సృష్టికర్త మనకూ ఒక ఉద్యోగం ఇవ్వకపోడా! ఆశీర్వదించక మానడా?!



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## ఐపీఎల్ 17వ సీజన్ విజేత కోల్‌కతా నైట్ రైడర్స్

- ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ విజేతగా నిలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ జట్టు 18.3 ఓవర్లలో 113 పరుగులకే ఆలౌట్ అయ్యింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కేకేఆర్ కేవలం 10.3 ఓవర్లలోనే రెండు వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని ఛేధించి ఛాంపియన్‌గా నిలిచింది. స్టార్క్ మాన్ ఆఫ్‌ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. కేకేఆర్‌కు ఐపీఎల్‌లో ఇది మూడో టైటిల్. ఇంతకుముందు 2012, 2014 సీజన్లలోనూ ఇది ఐపీఎల్ టైటిల్స్‌ని సొంతం చేసుకుంది.

**ఐపీఎల్ అవార్డులు**

- పంజాబ్ బౌలర్ హర్షల్ పటేల్ అత్యధిక వికెట్లతో (24) పర్పుల్ క్యాప్ గెలుచుకున్నాడు.
- ఆర్సీబీ బ్యాటర్ విరాట్ కోహ్లీ అత్యధిక పరుగులలు (741) సాధించి ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు.
- ఎమర్జింగ్ ప్లేయర్: నితీష్ కుమార్ రెడ్డి



- స్ట్రయికర్ ఆఫ్ ది టోర్నీ: జేక్ ఫ్రేజర్ మెక్‌గర్క్
- ఫాంటసీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ: సునీల్ నరైన్
- క్యాచ్ ఆఫ్ ది సీజన్: రమణ్‌దీప్ సింగ్
- ఫెయిర్ ప్లే: సన్‌రైజర్స్
- మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్: సునీల్ నరైన్
- పిచ్ అండ్ గ్రౌండ్ అవార్డు: హెచ్‌సీఏ -50 లక్షలు

**ఐపీఎల్ విశేషాలు....**

- కేకేఆర్ ఆల్‌రౌండర్ సునీల్ నరైన్ ఐపీఎల్ చరిత్రలో మూడుసార్లు అత్యంత విలువైన ఆటగాడి అవార్డు అందుకున్నాడు.
- అభిషేక్ శర్మ అధికంగా 46 సిక్సర్లు కొట్టాడు. క్లాసెన్ (38) రెండో స్థానంలో ఉన్నాడు.
- ఐపీఎల్ ఫైనల్లో అత్యల్ప స్కోరు (113)నమోదు చేసిన జట్టు సన్‌రైజర్స్.
- ఐపీఎల్‌లో రెండు జట్ల (ఢిల్లీ, కోల్‌కతా) తరఫున ఫైనల్లో ఆడిన ఏకైక కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్.
- బంతుల పరంగా (57) ఐపీఎల్ ఫైనల్లో ఇదే అతి భారీ విజయం
- ఫైనల్లో అత్యధిక పవర్‌ప్లే (72/1) స్కోరు సాధించిన జట్టు కోల్‌కతా.
- ఐపీఎల్‌లో అత్యధిక స్కోరు (287) సాధించడమే కాకుండా ఫైనల్లోనూ స్వల్ప స్కోరు (113) సాధించిన జట్టు సన్‌రైజర్స్
- కోల్‌కతాకిది మూడో ఐపీఎల్ టైటిల్. గంభీర్ సారథ్యంలో 2012, 2014లో విజేతగా నిలిచింది.
- ఈ సీజన్‌లో బట్లర్ అత్యధికంగా 2 శతకాలు చేయగా, కోహ్లీ, జైస్వాల్, సూర్యకుమార్, విల్ జాక్స్, బెయిర్‌స్టో, సాయి సుదర్శన్, గిల్, నరైన్, రుతురాజ్, హెడ్, రోహిత్, స్టొయినిస్ ఒక్కో సెంచరీ కొట్టారు.

# న్యూ జెర్సీలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని అమెరికాలోని న్యూజెర్సీ లో.ఘనంగా నిర్వహించారు రాష్ట్రం ఎడిసన్ నగరంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన కృష్ణ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ.... తెలుగుజాతిని, ఖ్యాతిని, నలుదిక్కులా విస్తరింపజేసిన మహనీయుడు ఎన్టీఆర్ మాత్రమేనని పేర్కొన్నారు. భారతదేశ రాజకీయాల్ని ఒక మలుపు తిప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ గురించి ఎంత మాట్లాడినా తక్కువేనని అన్నారు.



# ఉచితాలు తప్పు..! హామీలు ఒప్పు...!!

(మొదటి పేజీ తరువాయి)

విషయం తెలిసిందే రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఇస్తున్న మేనిఫెస్టోల గురించి.. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ సాగుతున్న విషయం తెలిసిందే. మరీ ముఖ్యంగా ఉచిత హామీలు ఇస్తూ.. ఎన్నికల్లో ఓట్లు రాబట్టుకునేందుకు దాదాపు దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతీయ పార్టీలూ ప్రయత్నిస్తున్నారు. వీటిలో దేనికి మినహాయింపు లేదు. అయితే.. ఈ గాటలో ఇప్పుడు కీలక జాతీయ పార్టీ కాంగ్రెస్ కూడా చేరిపోయింది. తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే.. ఏటా పేదలకు రూ.లక్ష ఉచితంగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని తాజా సార్వత్రిక ఎన్నికల సంగ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. మేనిఫెస్టోలనూ చేర్చింది. ఇవే ఇక, ఢిల్లీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు. ఏపీలో కూటమి పార్టీలు కూడా ఉచిత ప్రయాణం కల్పిస్తామని తాజా ఎన్నికల్లో హామీ ఇచ్చాయి. అయితే.. ఉచిత హామీల విషయంలో ఇప్పటికే సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో ఫైరైంది. ఉచిత హామీలు ఎలా ఇస్తారని నిలదీసింది. అన్ని పార్టీల అభిప్రాయాలు చెప్పాలని గత ఏడాది ఆదేశించింది. దీనిపై తీర్పు ఇంకా ఇవ్వాల్సి ఉంది. అంటే ఒక రకంగా ఉచితాలు తప్పనే సుప్రీంకోర్టు అభిప్రాయపడుతోంది. అయితే.. ఇంతలోనే మేనిఫెస్టోల వ్యవహారం తెరమీదికి వచ్చింది. తాజాగా కర్ణాటకకు చెందిన చామరాజనగర్ నియోజకవర్గంలో ఓడిపోయిన అభ్యర్థి.. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఇది అవినీతి కిందకే వస్తుందని.. మేనిఫెస్టోలను ప్రకటించకుండా చూడాలని.. ఈ మేరకు ఆదేశాలు ఇవ్వాలని కూడా శశాంక జె శ్రీధర సుప్రీం కోర్టును కోరారు. దీనిపై సుదీర్ఘ విచారణ చేసిన కోర్టు.. తాజాగా తీర్పు వెలువరించింది. మేనిఫెస్టోలను తప్పుపట్టేందుకు ఏమీలేదని తెలిపింది. అంతేకాదు.. ఇవి అవినీతి కిందకి రాబోవని చెప్పడం గమనార్హం. అవినీతి అంటే.. నేరుగా ఆశించి తీసుకోవడం.మేనిఫెస్టోల్లో పేర్కొనేవి హామీలు మాత్రమే. అవి నిర్దేశిత పంథాలో చేయాలని ఏమీ లేదు. అవకాశం వీలును బట్టి ఇచ్చే హామీలకు.. అవినీతికి చాలా తేడా ఉంది. మేనిఫెస్టోలు ఇవ్వడం తప్పుకాదు%--% అని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో శశాంక జె శ్రీధర దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టి వేసింది. అయితే.. ఉచితాలు లేని మేనిఫె స్టోలు దాదాపు లేనేలేవు. అయితే.. ఉచితాలు తప్పుపడుతున్న కోర్టు.. మేనిఫెస్టోలను అవినీతి కాదని తేల్చి చెప్పడం విశేషం.

# కోడ్ అమల్లో ఉండగా టీచర్ల బదిలీ చట్టం ఎలా చేస్తారు?

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా పాఠశాల విద్యాశాఖలో టీచర్ల బదిలీ చట్టం చేస్తామంటూ కొందరు అధికారులు ప్రతిపాదించటంపై ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బుధవారం సీఈవోకి ఫిర్యాదు చేసింది. శాసనసభ కాలపరిమితి ముగిశాక, శాసనకర్తలు లేకుండా అధికారులు చట్టం ఎలా చేస్తారంటూ ఉద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ సీఈవోకి చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖలో

### ఏపీ ఉద్యోగుల సంఘం



ఉపాధ్యాయుల బదిలీలపై చట్టానికి ప్రతిపాదించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పాఠశాల విద్యాశాఖలో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తోన్న మొవ్వా రామలింగం సర్వాంతర్యామిలా ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తూ పరిధి దాటారని ఫిర్యాదు చేశారు. బాధ్యులైన అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఉద్యోగుల ఐక్యవేదిక కోరింది. ఈ చర్య ప్రత్యక్షంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన అవుతుందని సూర్యనారాయణ ఫిర్యాదులో పేర్కొన్నారు. సీసీఏ రూల్స్ ప్రకారం పాఠశాల విద్యాశాఖ జేడీపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

ఓట్లు వస్తే ఆ ఓట్లు వారికి కలుస్తాయి. దాంతో ఓటమి అంచులలో ఉన్న వారు ఒక్కసారిగా గెలుపు తీరాలకు చేరుతారు. అంటే పైన చెప్పిన నలభై అసెంబ్లీ నియోజకవర్గాల గెలుపు రాతలను పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ మారుస్తుంది అనే అంటున్నారు. దాంతో ఇపుడు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కౌంటింగ్ విషయంలో ఎలాంటి నిబంధనలు అనుసరిస్తారు అన్న చర్చకు తెర లేచింది దీని మీద చాలా రోజులకు ముందే టీడీపీ కూటమి మేలుకొని గెజిటెడ్ ఆఫీసర్ సీలు లేకపోయినా సంతకం లేకపోయినా కూడా ఆ ఓట్లను వాలీడ్ గా పరిగణించాలని ఈసీని కోరింది. %కాశ్రీంశీ =ముఽ% - తెలుగు రాష్ట్రాల్లో అంగడి సరుకులా శిశువులు.. అతిపెద్ద అక్రమ రవాణా దాని మీద ఈసీ అయితే సీల్ లేకపోయినా ఫరవాలేదు వాటిని వాలిడ్ ఓట్లుగానే చూడాలని టీడీపీ కూటమికి ఉపశమనం కలిగించే విధంగా మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే ఈ గైడ్ లైన్స్ వచ్చిన తరువాత కాస్తా ఆలస్యంగా వైసీపీ రియాక్ట్ అయింది. పోస్టల్ ఓట్ల మీద ఆర్వో స్టాంపు లేకపోయినా ఆమోదించాలని ఇప్పుడు చెబుతున్నారని, దేశంలో ఎక్కడైనా ఇలా ఉందా అని మాజీ మంత్రి పేర్ని నాని ఫైర్ అయ్యారు. ఆయన నేతృత్వంలో వైసీపీ

## పోస్టల్ బ్యాలెట్ కిరికిరి!

నేతలు అదనపు సీఈవోను కలిసి పోస్టల్ బ్యాలెట్ల అంశంపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ఎంత ఎక్కువంటే..? గతంలో గెజిటెడ్ అధికారి సంతకం, స్టాంపు రెండూ ఉండాలని చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు సంతకం చాలు, స్టాంపు లేకపోయినా ఆమోదిస్తామని అంటున్నారని ఇదెక్కడి న్యాయమని మండి పడ్డారు. ఈ విధంగా ఈసీ ఇచ్చిన ఆదేశాలతో గందరగోళం చెలరేగే అవకాశముందని పేర్ని నాని పేర్కొన్నారు. ఆయా పోస్టల్ బ్యాలెట్లపై ఏజెంట్లు అభ్యంతరం చెబితే కౌంటింగ్ హాళ్లలో ఘర్షణలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ఓటు గోప్యతకు భంగం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఈ మార్గదర్శకాలను ఈసీ వెనక్కి తీసుకోవాలని కోరుతున్నామని పేర్ని నాని తెలిపారు. ఇక ఇదే అంశం మీద ఉద్యోగుల సంఘం రంగ ప్రవేశం చేసింది. పోస్టల్ బ్యాలెట్ల అంశంలో ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, ఒక వేళ పోస్టల్ బ్యాలెట్లు చెల్లకపోతే ఆ బాధ్యత ఆర్వోలదేనని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం స్పష్టం చేసింది. దీనిపై ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ స్పందిస్తూ ఉద్యోగుల ఓట్లు చెల్లకపోతే బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. ఉద్యోగుల ఓటు చెల్లుబాటు అయ్యేలా ఈసీ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల ఓటు హక్కు వినియోగాన్ని సంక్లిష్టంగా మార్చుతున్నారని సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సరళతరం చేయాల్సి ఉంది అని వ్యాఖ్యానించారు. ఈ రెండు వెర్షన్లు ఏ విధంగా ఉన్నా పోస్టల్ బ్యాలెట్ కిరికిరి ఈసారి తప్పేట్లు లేదని అంటున్నారు. ఎందుచేతనంటే దేశంలో ఎక్కడా లేని సడలింపు ఒక్క ఏపీలోనే పోస్టల్ బ్యాలెట్ కే ఇచ్చారు అని వైసీపీ ఫైర్ అవుతోంది. తమకు ఏ నిబంధలను లేకుండా ఓటు వేసింది వేసినట్లుగా తీసుకోవాలని ఉద్యోగ సంఘాలు అంటున్నాయి. ఇంకో వైపు చూస్తే ఈ సడలింపుల వల్ల ఏకంగా యాభై వేల నుంచి లక్ష ఓట్లకు పైగా అదనంగా ఏదో ఒక రాజకీయ పార్టీకి లబ్ది చేకూరుతాయన్న ప్రచారం ఉంది. దాంతో వైసీపీ అలెర్ట్ అవుతోంది. అయితే వైసీపీ విన్నపాలను ఈసీ ఏ విధంగా చూస్తుందో ఇప్పటికే ఆర్వోలకు ఇచ్చిన సడలింపుల మార్గదర్శకాలను వెనక్కి తీసుకుంటారో లేదో అన్నది మాత్రం చర్చగానే ఉంది.

# టిడ్కో గృహాల వద్ద పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

సరైన పత్రాలు లేని 26 వాహనాలు స్వాధీనం



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ, రూరల్ సిఐలు శ్రీనివాసరావు, వెంకట్రావుల ఆధ్వర్యంలో ముగ్గురు ఎస్ఐ లతో పాటు 40 మంది సిబ్బందితో మంగళగిరి పట్టణ టిట్కో హౌస్‌ల వద్ద బుధవారం కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. పత్రాలు లేని 26 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అనుమానితులపై నిరంతరం నిఘా ఎప్పటికప్పుడు ఉంటుందనే విషయం పట్టణ సీఐ శ్రీనివాసరావు స్థానికులకు తెలిపారు. రాబోయే ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగానే ఈ కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కాగా తెల్లవారుజామున పెద్ద ఎత్తున పోలీసులు టిడ్కోగృహ సముదాయంకు వచ్చి ప్రజలను నిద్రలేపి మరీ కార్డన్ సెర్చ్ నిర్వహించారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు.

## శివాలయం నిత్య అన్నదాన పథకానికి విరాళం

**పెదకాకాని మేజర్ న్యూస్ :** శ్రీ మల్లేశ్వర స్వామి సేవా సమితి, పెదకాకాని అధ్యక్షులు బోయపాటి వెంకటరమణ తన జన్మదిన సందర్భంగా బుధవారం ఉదయం పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు రూ. 27,000/-లు విరాళం అందించినట్లు దేవస్థాన ఉప కమిషనర్ కార్యనిర్వహణాధికారి వి.వి.యస్.కె. ప్రసాద్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా ఆలయ కార్యనిర్వహణాధికారి భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# బోర్ కొట్టేస్తోంది బాస్...!

(మొదటి పేజీ తరువాయి)

కాసేపు, కాదు వీరే గెలుస్తారు అని మరికాసేపు. ఇలా సర్వేలతో పరేషాన్ చేస్తున్నారు. అది ఎంతలా అంటే ఇష్టంగా రాజకీయ వార్తలు చదివే వారికీ పొలిటికల్ న్యూస్ నిండా నింపే యూ ట్యూబ్ చానళ్ళను చూసే ఫ్యాన్స్ కి భరించరాని అంతగా అని అంటున్నారు. ఆఖరుకు కౌంటింగ్ కి గడువు దగ్గర పడుతున్న వేళ మెదడు చేదెక్కిపోయి గుండె బరువెక్కిపోయి జీవచ్ఛవాలుగా మారిపోయిన సీన్ అయితే అందరినీ చూస్తే కనిపిస్తోంది. జోస్యాలు నమ్ముదామా అంటే అందులోనూ ఎన్నో రాజకీయ రంగులు ఉన్నాయి. సర్వేలలో శాస్త్రీయత ఉందా అంటే దానికీ లెక్కా లేదూ కిక్కూ రాదు అని అంటున్నారు. ఈ పరిణామాలతో బేజారెత్తిన ఆయా పార్టీల అభిమానులు సైతం దేవుడా ఎన్నికలు పెట్టావు సరే కానీ కౌంటింగ్ కి ఎందుకు ఇంత సుదీర్ఘమైన గడువు పెట్టి మమ్మల్ని చంపావ్ అని నువ్వు నాకు నచ్చావ్ లో ప్రకాష్ రాజ్ డైలాగ్ ని వల్లె వేస్తున్నారుట. కాదేదీ సర్వేకు అనర్హం అన్నట్లుగా ఎవరికి తోచినది వండి వార్చితే చిట్టి మెదడు తట్టుకోవద్దూ అని కూడా వారు అంటున్నారు. నిజమే తమ పార్టీ అధికారంలోకి రావాలని ఉంటుంది. కానీ ఇపుడు సాగుతున్న ఈ రొచ్చు రాజకీయం పుచ్చు సర్వేలను చూసిన మీదట ఎవరో ఒకరు కానీయ్ ముందు మాత్రం రిజల్ట్ చెప్పేయ్ అనేయాలనిపిస్తోందిట. దేనికైనా టైం ఉంటుంది. మరీ ఇంత సుదీర్ఘమా స్వామీ అంటూ గుళ్ళూ గోపురాలు తిరిగే జనాలు కూడా ఉన్నారు. అయినా టెన్షన్ కి తట్టుకోవడానికి ఎవరికైనా పిడికెడు గుండె మాత్రమే కదా ఆ గాడ్ గిఫ్ట్ గా ఇచ్చాడు. అన్నీ తెలిసి ఇంతలా టెన్షన్ పెడితే కౌంటింగ్ వేళకు తీరా ఆ గుప్పెడు గుండె చప్పున ఆగితే దిక్కెవరు అంటున్నారు. అయినా సర్వేలు అన్నది ఎవరు కనిపెట్టారురా బాబోయ్ అని కూడా గుండెలు బాదుకుంటున్న బాపతూ ఉంది. ఏ సర్వేలూ లేని రోజులూ ఏ హడావుడీ కానరాని రోజులే బాగున్నాయని నిట్టూరుస్తున్నారుట. ఒకనాడు అంటే 1983లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి పోటీ చేస్తే బ్యాలెట్ పేపర్ల మీద కౌంటింగ్ జరిగింది. జనవరి 5న పోలింగ్ ఆ తరువాత వెంటనే కౌంటింగ్, 9వ తేదీ కల్లా నందమూరి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసేశారు. ఏ సర్వేల ఘోషా ఏ జోస్యం గోసా లేని బంగారు రోజులు అవి. మళ్ళీ అలాంటి రోజులను ప్రసాదించు స్వామీ అని వేడుకుంటున్నారుట. మొత్తం మీద చూస్తే ఏపీలో ఇంతలా భీకరమైన పోరు సాగడం ఇదే ఫస్ట్ టైం. అయితే దానిని మించిన తీరులో సోషల్ మీడియాలో న్యూస్ ఉంటోంది. అసలు ఫలితం కంటే ఈ భ్రమలలో పెట్టే సర్వేలతో బతుకు బస్టాండు అవుతోంది అంటున్నారు. జమిలి ఎన్నికలు అంటూ వస్తే దేశంలో ప్రతీ రాష్ట్రంలో ఏపీ లాంటి స్థితి వస్తుంది సుమా అని అంటున్నారు. లోక్ సభకు రెండు నెలల సుదీర్ఘమైన షెడ్యూల్ ఉంటుంది. దాంతో అసెంబ్లీలు కలిస్తే చితక్కొట్టుడే అని చెప్పడానికి ఏపీ ఒక నిలువెత్తు ఉదాహరణ అని అంటున్నారు.

## ప్రతి జిల్లాలో ఎన్.సి.సి యూనిట్లను ఏర్పాటు చేస్తాం- వీఎమ్ రెడ్డి

**పెదకాకాని మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాలలోని ప్రతి జిల్లాలో ఎన్.సి.సి



యూనిట్లను ఏర్పాటుచేసి ఎన్.సి.సి ని అందరికి చేరువ చేస్తామని, ఎన్.సి.సి అందుబాటులో లేని ప్రాంతాలలో ఎన్.సి.సి అవశ్యకతను తెలియపరచి యూనిట్లను ఏర్పాటు చేస్తామని ఆంధ్ర, తెలంగాణా ఎన్.సి.సి డైరక్టరేట్ డిప్యూటీ డైరెక్టరేట్ జనరల్ ఎయిర్ కొమోడోర్ వీఎమ్ రెడ్డి అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలో నిర్వహిస్తు 10ఏ బెటాలియన్ బాలికల వార్షిక శిక్షణ శిబిరం ను ఆయన సందర్శించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లడుతూ తెలుగు రాష్ట్రాలలో 70 యూనిట్లద్వారా శిబిరాలు నిర్వహిస్తున్నామని ఈ క్యాంపులలో ప్రతిభ కనబరిచిన కెడెట్లను డిల్లీలో నిర్వహించు తలసైనిక్ క్యాంప్ నకు ఎంపిక కాబడతారని తెలిపారు. ఈ సంవత్సరం నుండి వార్షిక శిక్షణ శిబిరంలలో సాహస విన్యాసాలు రాక్ క్లైమింగ్, ట్రెక్కింగ్, కైయాకింగ్ కూడా ప్రవేశ పెట్టామని తద్వారా కెడెట్లు పూర్తిస్థాయి ప్రావిణ్యం పొందగలుగుతారని తెలిపారు. కేంద్రప్రభుత్వం మొదటిదశలో 26వేల ఎన్.సి.సి పోస్టుల భర్తీకి అనుమతి తెలిపిందని వివరించారు. ఈ శిబిరంలో ప్రతిభ కనబరచిన కెడెట్లకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమములో బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎస్.వీ.ఎస సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మేజర్ అవినాష్ పట్వాల్, వివిఐటి ఎన్.సి.సి ఆఫీసర్ డాఎం ఎ. శ్రీవాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు సజావుగా జరగాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పూర్తి స్థాయిలో పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ కు తెలిపారు. బుధవారం న్యూ ఢిల్లీ నిర్వచన్ సదన్ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జూన్ 4వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపు పై రాష్ట్ర ప్రదాన ఎన్నికల కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారులు మరియు కలెక్టర్లు, ఎస్పీలు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశమందిరం నుంచి జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తూషార్ డూదీ , మంగళగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి తో కలసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గుంటూరు పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన స్ట్రాంగ్ రూంలు, ఓట్లు లెక్కింపుకు కౌంటింగ్ హాల్స్ ను ఆచార్య నాగర్జున యూనివర్సిటీలో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సీసీ కెమారాలు, ఇంటర్నెంట్ సౌకర్యం, బారికేటింగ్ మెస్, అవసరమైన కంప్యూటర్లు, ఇతర మెటీరియల్స్ కౌంటింగ్ హల్స్ లో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూంలకు సంబంధించి సీసీ కెమారాలు , కంట్రోల్ రూం ఏర్పాటు చేయటం జరిగిందని, పోటీలో ఉన్న అభ్యర్థులు , వారి తరుపు ప్రతినిధులు కంట్రోల్ రూం నుంచి పరిశీలించుకోవటానికి అవకాశం కల్పించటం జరిగిందన్నారు. మెదటి ర్యాండమైజేషన్ చేసి కౌంటింగ్ సిబ్బందిని నియమించటం జరిగిందని, వీరికి మే 27,28 తేదిలలో తొలి విడత శిక్షణ ను అందించటం జరిగిందన్నారు. రెండవ ర్యాండమైజేషన్ అనంతరం జూన్ 3 వ తేది కౌంటింగ్ సిబ్బందికి రెండవ విడత శిక్షణ ను అందించటం జరుగుతుందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించి ఓట్లు లెక్కింపుకు సంబంధించిన ఏర్పాట్లను వివరించటం జరిగిందన్నారు. జిల్లాలో 144 సీఆర్పీసీ సెక్షన్, మద్యం షాపులు మూసివేత పై ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఓట్లు లెక్కింపుకు సంబంధించి తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గంకు తక్కువుగా 18 రౌండ్లు, మంగళగిరి నియోజకవర్గానికి ఎక్కువుగా 22 రౌండ్లు ఓట్లు లెక్కింపు ఉంటుందన్నారు. మంగళగిరి నియోజకవర్గం ఓట్లు లెక్కింపు సాయంత్రం 5.30 గంటలకు పూర్తి అయ్యే అవకాశం ఉందని, మిగతా నియోజకవర్గాలు సాయంత్రం 3.30 నుంచి సాయంత్రం 5.00 గంటలలోపు పూర్తి అయ్యే అవకాశం ఉందన్నారు. కంట్రోల్ యూనిట్ లో ప్రతి అభ్యర్ధి ఫలితాలు ప్రదర్శనకు సూమారు 8 సెకన్లు సమయం ఉంటుందని, పోటీలో ఉన్న అభ్యర్థులందరి ఫలితాలు ప్రదర్శనకు దాదాపు 6 నుంచి 7 నిమిషాలు సమయం పడుతుందని, దీని ప్రకారం ప్రతి రౌండ్ కు 20 నుంచి 25 నిమిషాలు సమయం పట్టే అవకాశం ఉందన్నారు. మొదటి రెండు రౌండ్ల వరకు 30 నుంచి 35 నిమిషాలు సమయం పట్టే అవకాశం ఉందని, మిగతా రౌండ్లకు 25 నిమిషాలు వరకు సమయం పట్టే అవకాశం ఉందని అంచనా వేయటం జరుగుతుందన్నారు. దీని ప్రకారం సాయంత్రం 5.30 గంటలకు ఓట్లు లెక్కింపు మొత్తం ప్రక్రియ పూర్తి అయ్యే అవకాశం ఉందని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ కు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ తూషార్ డూదీ భద్రత, శాంతి భద్రతలతకు సంబంధించిన అంశాలను సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ కు వివరిస్తూ కౌంటింగ్ కేంద్రంలో, పరిసర ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగిందని, సీసీకెమారాలు, బాడీ వేర్ కెమారాలు, డ్రోన్ల తో నిరంతరం పర్యవేక్షణ చేయటం జరుగుతుందన్నారు. జిల్లాలో ఓట్లు లెక్కింపు సందర్భంగా ఎటువంటి అనివార్య సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మంగళగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి మంగళగిరి నియోజకవర్గం ఓట్లు లెక్కింపు ఏర్పాట్లను సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ కు వివరిస్తూ నియోజకవర్గంలో 300 పోలింగ్ బూత్ లు ఉన్నాయని, మూడు బ్యాలెట్ యూనిట్లతో ఎన్నికలు నిర్వహించటం జరిగిందని, 40 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, నోటా తో కలపి 41 ఉన్నాయన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం, పార్లమెంట్ నియోజకర్గంకు వేర్వేరుగా 14 టేబుళ్ళతో కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేయటం జరిగిందని, ఓట్లు లెక్కింపుకు 22 రౌండ్లు ఉంటాయిని సాయంత్రం 5.30 గంటల నుంచి 6.00 గంటల లోపు లెక్కింపు పూర్తి అయ్యే అవకాశం ఉందన్నారు. మంగళగిరి నియోజకర్గంకు 3632 పోస్టల్ బ్యాలెట్లు, ఇప్పటి వరు 51 ఈటీపీబీఎస్ ఓట్లు వచ్చాయని, పోస్టల్ బ్యాలెట్ కు మూడు టేబుళ్ళు, ఈటీపీబీఎస్ కు ఒక టేబులు ఏర్పాటు చేయటం జరిగిందని, వీటి లెక్కింపు మధ్యహ్నం 2.00 గంటల సమయానికి పూర్తి అయ్యే అవకాశం ఉందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు కౌంటింగ్ ఏర్పాట్ల ను వివరించటం జరిగిందని, కౌంటింగ్ సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి నియోజకవర్గం ఓట్లు లెక్కింపు ఏర్పాట్లను సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ కు వివరిస్తూ గుంటూరు తూర్పు నియోజకవర్గానికి సంబంధించి అసెంబ్లీ నియోజకవర్గం, పార్లమెంట్ నియోజకర్గంకు వేర్వేరుగా 14 టేబుళ్ళతో కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు నాలుగు టేబుళ్ళు ఏర్పాటు చేయటం జరిగిందని 3010 పోస్టల్ బ్యాలెట్ లు రిసీవ్ చేసుకోవటం జరిగిందని, వీటి లెక్కింపు ఉదయం 10.30 పూర్తి అయ్యే అవకాశం ఉందన్నారు. ఈవీఎం ల ఓట్లు లెక్కింపు సాయంత్రం 3.30 గంటలకు, వీవీప్యాట్ ల లెక్కింపు తో సహా ఓట్లు లెక్కింపు ప్రక్రియ సాయంత్రం 5.30 గంటలకు పూర్తి అయ్యేలా ప్రణాళికలు రూపోదించటం జరిగిందన్నారు. పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి నియోజకవర్గం ఓట్లు లెక్కింపు ఏర్పాట్లను సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ కు వివరిస్తూ పోన్నూరు అసెంబ్లీ నియోజకర్గంలో 264 పోలింగ్ బూత్ లు ఉన్నాయని, ఓట్లు లెక్కింపుకు 14 టేబుళ్ళు ఏర్పాటు చేయటం జరిగిందని, 19 రౌండ్లు ఓట్లు లెక్కింపు జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ లు 2790 ఉన్నాయని, వీటి లెక్కింపుకు మూడు టేబుళ్ళు ఏర్పాటు చేశామని, ఈటీపీబీఎస్ ఓట్లు ఇప్పటికీ 179 వచ్చాయని వీటి లెక్కింపు ఒక టేబులు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఓట్లు లెక్కింపు మొత్తం సాయంత్రం 4.00 నుంచి 5.00 లోపు పూర్తి అయ్యే అవకాశం ఉందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, తాడికొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, గుంటూరు వెస్ట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మీ, ప్రత్తిపాడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీకర్, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి బీమారావు పాల్గొన్నారు.

## ఏపీలో పింఛన్ల సొమ్ము విడుదల

### ఈ సారీ బ్యాంకు ఖాతాల్లోనే



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జూన్ నెలకు సంబంధించి సామాజిక భద్రతా పింఛన్ల సొమ్మును విడుదల చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. 65,30,808 మంది పెన్షనర్లకు రూ.1,939.35 కోట్ల రూపాయలు విడుదల చేసినట్టు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ వెల్లడించారు. జూన్ 1న నగదు బదిలీ ద్వారా 47,74,733 మంది బ్యాంకు ఖాతాలకు పింఛను సొమ్ము జమ చేయనున్నట్లు తెలిపారు. జూన్ ఒకటి నుంచి 5 వరకు ఇంటింటికీ వెళ్లి 17,56,105 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ పింఛన్లు పంపిణీ చేయాలని ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛను నగదు ఇచ్చే అవకాశం ఉన్నా పింఛన్‌దారులను ఇళ్ల నుంచి బయటకు రప్పించి ఏప్రిల్ 1న గ్రామ, వార్డు సచివాలయాల్లో పంపిణీ చేసింది. మేలో బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసి వారిని మరింత ఇబ్బందులు పెట్టింది. ఇప్పుడూ అదే విధానాన్ని కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# ఆవుల అక్రమ రవాణాన్ని అడ్డుకున్న పోలీసులు

### కంటైనర్‌లో 60కి పైగా ఆవులు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం

**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** మంగళగిరి మండల పరిధిలోని కాజ టోల్గేట్ వద్ద ఆవుల అక్రమ రవాణాను మంగళగిరి రూరల్ పోలీసులు బుధవారం అడ్డుకున్నారు. పట్టుకున్న లారీని మంగళగిరి రూరల్ స్టేషన్‌కి కాకుండా గుంటూరు కి తరలించిన వైనం విస్తు గొలుపు తోంది. కనీస నిర్ధారణ లేకుండా వెహికల్ ని పంపించేసి మంగళగిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది చేతులు దులిపేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం నుండి తమిళనాడుకు దాదాపు 60 ఆవులను అక్రమంగా ఒక కంటైనర్‌లో తరలిస్తున్నారు అనే సమాచారంతో మంగళగిరి రూరల్ పోలీసులు కాజా టోల్ గేట్ వద్ద కాపు కాసి అడ్డుకున్నారు.ఏ ప్రాంతం నుంచి ఆవులను అక్రమంగా ఎక్కడికి తరలిస్తున్నారు. దీని వెనుక ఏదైనా అంతర్జాతీయ ముఠా హస్తం ఉన్నదా అనేది






పోలీసులు విచారించ కుండా ఆవులు ఉన్న కంటైనర్ను వదిలేయడంతో రూరల్ పోలీస్ అధికారుల సిబ్బందిపై తీరు వివాదాస్పద మవుతున్నది. దీని వెనుక అవినీతి దాగి ఉందని ఆరోపణలు కూడా లేకపోలేదు. లారీలో బర్రెలు ఉన్నాయో ఆవులు ఉన్నాయో తెలియని అయోమయ స్థితిలో రూరల్ సీఐ సమాధానం ఇస్తుండటంతో జంతు ప్రేమికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మధ్యవర్తి ద్వారా మంతనాల నడుపుతూ కాసుల కోసం కాకిలు ఇలా చేస్తున్నారని జంతు ప్రేమికులలో ఆగ్రహం వ్యక్తమవుతున్నది. గతంలో కూడా విజయనగరం నుండి పెద్ద సంఖ్యలో ఆవులను చిలకలూరిపేట మీదుగా తరలించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఈ ఆవులను అమ్మివేసి వధించి ఆవు మాంసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. గోమాతలలో దేవతలుగా పూజించే హిందువులు భక్తులు గోవుల అక్రమ రవాణా పై విమర్శలు గుప్పిస్తున్నారు. పోలీసుల తీరును తూర్పార పడుతున్నారు.ఏది ఏమైనా మూగజీవాల రోదన అరణ్య రోదన మాదిరిగా మారిన వైనం బాధ కొలుపుతోంది.

# కౌంటింగ్ రోజు గొడవలు దాడులకు వైకాపా కుట్రలు: జీవీ



వినుకొండ, మేజర్‌న్యూస్
సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ రోజు రాష్ట్రవ్యాప్తంగా గొడవలు,దాడులకు అధికార వైకాపా కుట్రలు పన్నుతోందని కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు ఆందోళన వ్యక్తం చేశారు.ఒకవైపు ఎన్నికల సంఘం కౌంటింగ్ రోజు రాష్ట్రంలో ఎలాంటి హింసకు తావుఇవ్వొద్దని చెబుతుంటే,మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాటలు మాత్రం వైకాపా అసలు ఉద్దేశాల్ని స్పష్టం చేస్తున్నాయన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద సాధ్యమైనంత వరకు అరిచి, వాదనలకు దిగేవారిని పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోమని సజ్జల చెబుతుండడం ముమ్మాటికీ గొడవలకు ముందస్తు ప్రణాళికే అన్నారు జీవీ.ఈ మేరకు బుధ వారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వైకాపా తీరు తీవ్రస్థాయి లో మండిపడ్డారాయన.నిబంధనలు అతిక్రమించినా వాదనలకు దిగేవారు తప్ప రూల్స్ ప్రకారం ఆలోచించే వాళ్లను ఏజెం ట్లుగానే వద్దంటున్నారంటే ఏదో పెద్ద కుటిల తంత్రంతోనే కౌంటింగ్ రోజు వైకాపా మూకల హింసకు పాల్పడే ముప్పు ఉందని ఈసీ గ్రహించాలన్నారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ రోజు,అనంతరం చోటు చేసుకున్న హింస,అధికార వైకాపా అరాచకాల నేపథ్యంలో సజ్జల వ్యాఖ్యల పట్ల ఈసీ, పోలీసులు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. అదే సమయంలో బహిరంగంగా వైకాపా శ్రేణుల్ని రూల్స్ అతిక్రమించమని చెబుతున్న సజ్జల రామకృష్ణారెడ్డిని కౌంటింగ్ రోజు రాష్ట్రంలో ఎక్కడా లేకుండా బహిష్కరించాలని ఈసీకి విజ్ఞప్తి చేశారు.వైకాపా ఎన్ని కుట్రలకు దిగినా తెలుగుదేశం కూటమి విజయాన్ని అడ్డుకోవడం వారి తరం కాకపోయినా అవాంఛనీయ ఘటనల్లో అమాయకులు బలికాకూడదు,ప్రజలు ఇబ్బంది పడొద్దన్నదే తమ అభిమతమని స్పష్టం చేశారు ఆయన. ఇప్పటికే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి విషయం ఉదాసీనంగా వ్యవహరిస్తూ విమర్శలు మూటగట్టుకున్న ఎన్నికల సంఘం సజ్జలనూ చూస్తూ వదిలి పెడితే ఆ వ్యవస్థ విశ్వసనీయతే ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం ఉందన్నారు.

## పట్టణంలో ప్రమాదకరం గా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు



వినుకొండ, మేజర్‌న్యూస్
పట్టణంలోని నరసరావుపేట రోడ్డులోని కోర్టు ఆవరణ వద్దగల ట్రాన్స్ఫారం వద్ద ఎలాంటి రక్షణ లేకుండా చిన్నపిల్లలకు కూడా చేతికి అంది అంత ఎత్తులో ఉంది. వినుకొండ నరసరావుపేట వెళ్లే ప్రధాన రహదారి మరియు పోలీస్ స్టేషన్లు, కోర్టు అక్కడే అవడం నిత్యం ప్రజలు రద్దీగా ఉంటారు. పొరపాటున ప్రజలు లేదా జంతువులు విద్యుత్ వైర్లకు తగిలి ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉంది. పట్టణంలో ఇలాంటి రక్షణ లేకుండా ఉన్న ట్రాన్స్ఫార్మర్లు చాలా చోట్ల ఉన్నాయి.దీనిపై విద్యుత్ శాఖ అధికారులు పట్టి పట్టనట్లు ఉండడం గమనార్హం. విద్యుత్ బిల్లులు ఒక నెల లేటయితేనే పవర్ కట్ చేస్తామని బిల్లులు వసూలు చేసే విద్యుత్ శాఖ కనీసం ప్రజల ప్రాణాలకి రక్షణ కల్పించడంలో విఫలమైందని ప్రజలు అనుకుంటున్నారు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ వద్ద రక్షణ వలయాన్ని ఏర్పాటు చేయవలసిదిగా ప్రజలు కోరుతున్నారు.

## ఏపీలో మూడు రోజులపాటు వైన్ షాపుల బంద్

వినుకొండ, మేజర్‌న్యూస్
సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న వేళ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ ఆదేశానుసారం జూన్ 3 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మద్యం షాపులను బంద్ చేయనున్నట్లు సిఐ సాంబాశివరావు ఒక ప్రక టనద్వారా తెలియజేశారు.కౌంటింగ్ ప్రక్రియ సాఫీగా సాగేందు కు, అల్లర్లు చెలరేగకుండా ముందుజాగ్రత్త చర్యగా మూడు రోజుల పాటు వైన్స్ షాపులను బంద్ చేయాలని ఆదేశించినా రు.దీంతో పాటు ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు సిఐ వివరించారు.అదేవిధంగా హోటళ్లు,లాడ్జిలలో తనిఖీలు చేపట్టి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సోషల్ మీడియాపై ఓ కన్నేసి ఉంచాలని,తప్పుడు సమాచారం వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.

## వీరయ్య కుటుంబానికి కొమ్మాలపాటి ఆర్థిక సాయం

పెదకూరపాడు, మేజర్‌న్యూస్
పెదకూరపాడు మండలం పరిధిలోని 75 తాళ్లూరు లో ప్రమదవశాత్తు చనిపోయిన తాళ్లూరి వీరయ్య కుటుంబానికి పల్నాడు జిల్లా తెలు గుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశానుసారం మండ లపార్టీ అధ్యక్షులు అర్థిమల్ల రమేష్ 10000/- రూపాయలు ఆర్థిక సహా యం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మం డల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగాల వరప్రసాద్ ,డాక్టర్ సెల్ ప్రెసిడెంట్ డాక్టర్ గుడుపూడి చిన్నరాజ తాళ్లూరి చిన్నబ్బాయి,తాళ్లూరి ఆశీర్వాదం పాల్గొన్నారు.

## లాజర్ కుటుంబానికి ఆర్థిక సాయం: భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు (అచ్చంపేట) మేజర్ న్యూస్
అచ్చంపేట మండలం కోనూరు గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకుడు బయవా రపు లాజరు భార్య మార్తమ్మ అనారోగ్యంతో మరణించినది. ఆ విషయం తెలుసు కున్న ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ వారి కుటుంబానికి ప్రగాఢ సాను భూతి తెలియజేసినారు. గ్రామ నాయకులు వారి కుటుంబానికి 8000 రూపా యలు ఆర్థిక సహాయం అందజేసినారు. మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం గ్రామ మాజీ సర్పంచ్ తాళ్లూరు లక్ష్మీనారాయణ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆవుల గురునాథం గొల్లమూడి చందు కుంటా గంగాధర్ గౌడ్ వాసి రెడ్డి రవి చందు పలకలూరి బోల్లయ్య ముప్వ సాంబశివరావు, బయ్యావరపు నాగ య్య నందిగం ఏడుకొండలు నందిగం చిన్నోడు కొమ్మవరపు సీమోను కొము కూరి అలెగ్జాండర్ గులేటి రవి కొమ్మవరపు రవి కొమ్మవరపు ఏసు పాదం వద్దమూడి ప్రభుదాస్ వంకాయలపాటి సీమోను తదితర నాయకులు నివాళులర్పించినారు.



## సీఐ సురేంద్రబాబు ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్





దాచేపల్లి, మేజర్‌న్యూస్
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురజాల నియోజకవర్గంలో జరిగిన అల్లర్ల కార ణంగా పోలీసులు గ్రామాలలో విస్తృత తనిఖీలు చేపట్టి గ్రామాలను జల్లెడ పడుతు న్నారు. అందులో భాగంగా పల్నాడు జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ ఆదేశాల మేరకు సి.ఐ సురేంద్రబాబు ఆధ్వర్యంలో దాచేపల్లి మండలంలోని పెదగార్లపాడు , కేసానుపల్లి ,తక్కెళ్లపాడు , గ్రామాలలో పోలీసులు కార్డన్ సెర్చ్ చేశారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటిలో సోదాలు నిర్వహించారు. గ్రామంలోని అనుమానస్పద ప్రాంతాలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనంతరం సిఐ సురేంద్రబాబు మాట్లాడుతూ , గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అల్లర్లకు,కవ్వింపు చర్యలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. ముఖ్యంగా యువత ఇటువంటి రాజకీయాలలకు దూరంగా ఉండాలని హితవు పలికారు .ఈ కార్యక్రమంలో ఎస్సైలు డి శివ నాగరాజు , సంధ్యారాణి , పోలీస్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ చేస్తున్న విలేజ్ రెవెన్యూ అధికారులు







పెదకూరపాడు, మేజర్‌న్యూస్
మంచి పనులు చేసేందుకు తాము ఎప్పుడు ముందుంటామని విలేజ్ రెవెన్యూ అధికారులు మట్టుపల్లి శిలువకుమార్, పెరికల నాయుడమ్మ లు వేసవికి ఉపశమనం పొందాలంటే మజ్జిగ మంచి ఔషధమని జన చైతన్య సమితి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేయటం అభినందనీయమని విశ్రాంత డిప్యూటీ సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ ఎద్దూరి బాలశౌరి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మట్టుపల్లి శిలువ కుమార్(పెదమక్కెన),పెరికల నాయుడమ్మ(ముస్సాపురం)ల సహకారముతో బుధవారం ఉచిత మజ్జిగ పంపిణీ నిర్వహించారు.ఈసందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ పెద్ద మనసుతో ఇలాంటి కార్యక్రమాలకు చేయూతనందించిన శిలువ కుమార్,నాయుడమ్మలు అభినందనీయులని అన్నారు.దాతలు విలేజ్ రెవెన్యూ అధికారులు మట్టుపల్లి శిలువకుమార్, పెరికల నాయుడమ్మలు మాట్లాడుతూ వేసవిలో ఆరుబయట దొరికే జింక్ పుడ్డుకు వీలైనంత దూరంగా ఉండాలని అలాగే ద్రవపదార్థాలను ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యంతో పాటు వడదెబ్బకు దూరంగా ఉండవచ్చని మన ఆరోగ్యం మన చేతిలోనే ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నీబాబు,కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు, నిర్వాహకులు కొర్రపాటి వెంకటేశ్వర్లు, అన్నవరపు స్టాలిన్ బాబు,షేక్ లియాఖత్‌అలి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా 750 మందికి మజ్జిగను పంపిణీ చేశారు.



### అలా ఉపశమనం.. ఇలా ప్రత్యక్షం..

# నరసరావుపేటకు వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి

- పోలింగ్ రోజున ఈవీఎంను ధ్వంసం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
- వీడియో వెలుగులోకి రావడంతో అరెస్ట్‌కు ఈసీ ఆదేశం
- అప్పటికే పరారైన వైసీపీ ఎమ్మెల్యే
- ఆయనపై నమోదైన అన్ని కేసుల్లోనూ అరెస్టు నుంచి ఉపశమనం
- కోర్టు షరతు ప్రకారం గత రాత్రి 12 గంటలకు ఎస్పీ ఎదుట హాజరు

పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ రోజున రెంటచింతల మండలం పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలోని ఈవీఎంను ధ్వంసం చేసిన ఘటన వెలుగులోకి రావడంతో పరారైన మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే, ఆ పార్టీ అభ్యర్థి పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి నరసరావుపేటలో ప్రత్యక్షమయ్యారు. ఆయనపై నమోదైన హత్యాయత్నం కేసుల్లో హైకోర్టు నుంచి తాత్కాలిక ఉపశమనం లభించిన వెంటనే అజ్ఞాతం వీడి బయటకు వచ్చారు. మూడు కేసుల్లోనూ జూన్ 6 వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని నిన్న మధ్యాహ్నం హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. హైకోర్టులో ఉపశమనం లభించడంతో రాత్రి 9 గంటల సమయంలో నరసరావుపేట చేరుకున్న ఆయన స్థానికంగా ఓ హోటల్‌లో బస చేశారు. ప్రతి రోజూ ఎస్పీ ఎదుట హాజరు కావాలన్న కోర్టు షరతు ప్రకారం రాత్రి 12 గంటల సమయంలో పల్నాడు ఎస్పీ మలికా గార్గ్ ఎదుట హాజరయ్యారు. ఈవీఎంను పిన్నెల్లి ధ్వంసం చేసిన వీడియో ఈ నెల 21న వెలుగులోకి వచ్చింది. దీనిని తీవ్రంగా పరిగణించిన ఈసీ ఆయనను అరెస్ట్ చేయాలని పోలీసులను ఆదేశించింది. అప్పటికే ఆయన పరారైనట్టు గుర్తించిన పోలీసులు పిన్నెల్లి కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఆయన చిక్కలేదు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోరుతూ హైకోర్టును ఆశ్రయించగా అరెస్టు చేయవద్దని పోలీసులను కోర్టు ఆదేశించింది. అయితే, ఆయనపై హత్యాయత్నం, అల్లర్లు, దాడులు, బెదిరింపులు తదితర అభియోగాలపై నమోదైన కేసుల్లో అరెస్ట్ చేసే అవకాశం ఉందని భావించిన ఆయన అజ్ఞాతం వీడలేదు. తాజాగా ఆ కేసుల్లోనూ ఉపశమనం లభించడంతో బయటకు వచ్చారు.

**పల్నాడు ఎస్పీ కార్యాలయానికి పిన్నెల్లి**

మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అర్ధరాత్రి నరసరావుపేటలోని ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. మాచర్ల పోలింగ్ సందర్భంగా జరిగిన ఘటనల నేపథ్యంలో ఆయనపై పలు కేసులు నమోదు కాగా, 3 కేసుల్లో హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. ప్రతిరోజు ఎస్పీ ఆఫీసులో సంతకం చేయాలని పేర్కొంది. దీంతో ఆయన మంగళవారం రాత్రి 9 గంటలకు నరసరావుపేట చేరుకొని, అర్ధరాత్రి ఎస్పీ ఆఫీసుకు వెళ్లారు. అక్కడ తన పూర్తి వివరాలు అందజేశారు.

## ఉత్తమ విద్యార్థులకు ఘన సన్మానం



దాచేపల్లి, మేజర్‌న్యూస్

మండలంలోని శ్రీనగర్ గ్రామంలో విధ్యాకమిటీ అధ్వర్యంలో 2024 సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులు 10వ తరగతి ముక్కు సౌమ్య (572) , షబీరా బేగం (505) , లామ్ అనుష్క (503)

**ఇంటర్ మొదటి సంవత్సరంలో....**

షేక్ షబానా (460) ,చెరుకుపల్లి నవదీప్ (457) ,గెంటెల గీత (446)

**ఇంటర్ రెండవ సంవత్సరంలో.....**

కొండసాని కావ్యారెడ్డి (987) ,మొండుగల కాత్యాయని (940) , బాణావత్ శ్రావణి (912) , విద్యార్థులకు , తల్లిదండ్రులకు శాలువా కప్పి పూలదండలతో ఘనంగా సన్మానించడం జరిగింది. మేదర నందినికి నర్సింగ్ ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. అనిత ట్రస్ట్ సహకారంతో ఉత్తమ విద్యార్థులకు ,సర్టిఫికెట్, మెడల్,మెమంటో (జ్ఞాపిక),ఫైల్, పుస్తకం, బ్యాంకు చెక్ , మొదటి బహుమతి 2500 రూపాయలు , రెండవ బహుమతి 2000 రూపాయలు , మూడో బహుమతిగా 1500 రూపాయలను అందించడం జరిగింది . ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యదర్శి హనుమంతరావు మాట్లాడుతూ , ఏదైనా కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడితే ఉన్నతమైన స్థాయిలోకి ఎదుగుతారని , శ్రీనగర్ గ్రామంలో ఉత్తమ విద్యార్థులుగా ఎదిగి నటువంటి మీ అందరినీ ఎంతో హృదయపూర్వక అభినందిస్తున్నానని ఆయన కొనియాడారు .ఈ గ్రామానికి భవిష్యత్తులో ముందు సహకారంగా అనిత ట్రస్టు ద్వారా ఏదైనా నా వంతుగా సహకారం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఊట్ల వీరయ్య విద్యార్థులకు డైరీలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం బహుమతి పొందిన విద్యార్థులతో కేక్ కట్ చేయించి అందరికీ పంచి సంబరంగా జరిపారు. వేదిక పైన విద్యాకమిటీ బ్యానర్ అద్భుతంగా, ఆలోచింపచేసేలా ఉందని, బెలూన్స్, రంగుకాగితాలతో ప్రాంగణాన్ని సుందరంగా అలంకరించారని పలువురు ప్రశంసించారు. విద్యాకమిటీ సభ్యులు సాంబయ్య, మరియదాసు, మధు (మరియదాసు), సైదులు, ఇతర సభ్యులు ఇందుకు శాయశక్తులా కృషి చేశారని పలువురు అభినందించారు .ఈ కార్యక్రమంలో వరంగల్ నుంచి సంఘమిత్ర యూత్ నాయకులు జి. అశోక్ , ట్రస్ట్ ఛైర్మన్ నీలం శ్రీనివాసులు, కోశాధికారి సుమలత , గ్రామ పెద్దలు రోశిరెడ్డి, సుబ్బారెడ్డి, ఆశం సైదారెడ్డి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సుబానీ, ముక్కు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ ఇంట్లో నాటు బాంబులు

పల్నాడు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్:

ఎన్నికల పోలింగ్ రోజున మొదలైన ఘర్షణలు పల్నాడు జిల్లాను ఇంకా అతలాకుతలం చేస్తున్నాయి. తాజాగా జిల్లాలో మరోసారి నాటు బాంబులు కలకలం రేపాయి. అలర్ట్ అయిన పోలీసులు.. వాటిని స్వాధీనం చేసుకుని.. నాటు బాంబులను దాచిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలోకి వెళ్తే ....పల్నాడు జిల్లా బెల్లంకొండ నాగిరెడ్డిపాలెంలో నాటు బాంబులు కలకలం రేపాయి. ఏకంగా ఓ ప్రభుత్వ వాలంటీర్ ఇంట్లోనే ఈ బాంబులు కనిపించాయి. ఎన్నికల పోలింగ్ సమయంలో జరిగిన అల్లర్లను దృష్టిలో ఉంచుకుని.. పోలీసుల అలర్ట్ అయ్యారు. కౌంటింగ్ రోజున ఎలాంటి



అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటిని జల్లెడ పడుతున్నారు పోలీసులు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలో అణువణువూ గాలిస్తున్నారు. ఈ క్రమంలోనే బుధవారం నాడు బెల్లంకొండ నాగిరెడ్డిపాలెంలో పోలీసులు సోదాలు చేపట్టారు. ఓ వాలంటీర్ ఇంట్లో నాటు బాంబులు కనిపించాయి. వెంటనే వాటిని సీజ్ చేశారు పోలీసులు. వాలంటీర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ వాలంటీర్ తండ్రి వైసీపీకి చెందిన నాయకుడు కావడం మరో విశేషం. దీంతో వాలంటీర్‌ను, అతని తండ్రిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. కొద్ది రోజులకు ముందు కూడా పలువురు వైసీపీ నేతల ఇళ్లలో నాటు బాంబులు, పెట్రోల్ బాంబులు దొరికాయి. జిల్లాలోని గురజాల నియోజకవర్గం పిన్నెల్లిలో



వైసీపీ నేతల ఇళ్లలో పెట్రోల్ బాంబులు, నాటు బాంబులు లభించాయి. ఎన్నికల వేళ జరిగిన గొడవల నేపథ్యంలో పోలీసులు పిన్నెల్లిలో తనిఖీలు చేపట్టగా.. ఈ బాంబులు లభించాయి. ఇప్పుడు నాగిరెడ్డిపాలెంలో నాటు బాంబులు దొరకడం కలకలం రేపుతోంది. కౌంటింగ్ సమయంలో ఎలాంటి అల్లర్లు సృష్టిస్తారోనని ప్రజల్లోనూ భయాందోళనలు నెలకొన్నాయి.

## ఘనంగా వెంకటేశ్వరస్వామి జన్మదిన వేడుకలు



రెంటచింతల, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన రెంటచింతల లోని సుబ్బన్నతోట కాలని లోని అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో బుధవారం నాడు వెంకటేశ్వరస్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. “వేకువ జామునే ఆలయ పూజారి మారుతీశర్మ ప్రత్యేక పూజలు చేశారు. వందలాది భక్తులు వెంకటేశ్వర స్వామి దర్శనానికి క్యూ కట్టారు. అనంతరం ఆలయ కమిటీ ఛైర్మన్ నాళం సత్యనారాయణ స్వామివారి ప్రసాదం పంపిణీ చేశారు. వెంకటేశ్వరస్వామి కాలనీలో కూడా స్వామి వారి జన్మదినం వేడుకలు వైభవంగా నిర్వహించారు.

## ఈవీఎం ధ్వంసం చేసిన ఘటన లో ఆరుగురు అరెస్ట్

రెంటచింతల, మేజర్‌న్యూస్: మే13న జరిగిన ఎన్నికల సందర్భంగా జెట్టిపాలెం పోలింగ్ బూత్ లోని ఈవీఎంను ధ్వంసం చేసిన ఘటనలోని నిందితులు ఆరుగుర్ని బుధవారం నాడు అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఎం. ఆంజనేయులు తెలిపారు. వైకాపాకు చెందిన బాణావతు తులశ్యానాయక్, దేరంగుల గురవయ్య, తిక్కా సైదయ్య తెదేపాకు చెందిన తండా అంకారావు, రామనబోయిన శ్రీను, అంబటి లక్ష్మీనారాయణ లను అరెస్ట్ చేసి గురజాల కోర్టులో హాజరుపరచగా రిమాండు విధించినట్లు ఎస్.ఐ వివరించారు. ఇప్పుడు ఇదే ఘటనలో జెట్టిపాలెం వైకాపాకు చెందిన ఆరుగ్గురు, తుమ్మకోటలో తెదేపాకు చెందిన ఆరుగురు అరెస్ట్ చేసిన సంగతి పాఠరులకు విదితమే.

ఏపీఎస్‌సీ, బ్యాంక్ ఎగ్జామ్ స్పెషల్

# ఆర్థిక గణాంకశాస్త్రము

## ప్రాథమిక అంశాలు

(గత వారం తరువాయి...)

**మంచి గణాంక ప్రమాణ లక్షణాలు :**

- సాధారణంగా ఉండాలి.
- వివరనాంశాలు స్పష్టంగా ఉండాలి.
- శోధనా ఉద్దేశానికి, పరిధికి తగిన విధంగా ఉండాలి.
- ఫలితాల గణనలో నిర్దిష్టంగా ఉండాలి.
- గణాంక ప్రమాణముసాధించుటకు వీలుగా ఉండాలి.
- గణాంక ప్రమాణము నిలకడగా ఉండాలి.
- సజాతీయంగా ఉండాలి.
- గణాంక ప్రమాణం స్వతంత్రంగా వివరణ కలిగి ఉండాలి.

**ప్రాథమిక దత్తాంశం సేకరణ పద్ధతులు :**

- ఈ పద్ధతిని ప్రధాన దత్తాంశం అని అంటారు. విచారణకు ఇది ముడిపదార్థం లాంటిది.
- ప్రత్యక్ష వ్యక్తిగతశోధన (Direct Personal Investigation)
- పరోక్ష మౌఖికశోధన (Indirect Oral Investigation)
- విలేకరుల ద్వారా సేకరణ (Investigation through corespondents)
- షెడ్యూళ్ళు (Schedules)
- ప్రశ్నావళి (Questionnaire)
- తంతిద్వారా సమాచార సేకరణ (Telephone Enquiries)

**మంచి ప్రశ్నావళికి గల లక్షణాలు :**

- వీలైనన్ని తక్కువ ప్రశ్నలుండాలి.
- ప్రశ్నలు స్పష్టంగా ఉండాలి.
- ప్రశ్నలు క్రమంగా పద్ధతిగా ఉండాలి.
- సరైన పదజాలంతో ఉండాలి.
- జవాబులు వ్రాయగలిగినట్లు ఉండాలి.
- హేతుబద్ధ జవాబుగల ప్రశ్నలుండాలి.
- వ్యక్తిగత విషయాలకు దూరంగా ఉండాలి.
- కొన్ని ప్రశ్నలు మాత్రమే ఉండాలి.
- ప్రశ్నా నియమావళి బాగా ఉండాలి.
- ప్రశ్నలు పూర్తి చేయుటకు సూచనలుండాలి.

**ద్వితీయ దత్తాంశము వాడుటలో గల జాగ్రత్తలు :**

- అసలు దత్తాంశమును సేకరించుటలో గల ఉద్దేశ్యం. ప్రస్తుత శోధనకు, ఉద్దేశానికి, పరిధికి తగిన విధంగా ఉండేటట్లు చూసుకోవాలి.
- గణాంకాలు సేకరించిన ప్రదేశాలు వివరణ.
- దత్తాంశ సేకరణలో గణాంక ప్రమాణ నిర్వచనం.
- గణకులకు తెలిపిన సూచనలు వివరాలు.
- అసలు దత్తాంశాన్ని సేకరించిన పద్ధతి.
- అసలు దత్తాంశములో సాధించిన విలువలు
- ప్రాథమిక దత్తాంశ సామర్థ్యమును పరిశీలించుట.

**ప్రతిచయన పద్ధతి యొక్క ప్రయోజనాలు :**

- తక్కువ వ్యవధి
- తక్కువ ఖర్చు
- ఎక్కువ సమాచారం సేకరించుట
- నమ్మదగిన ఫలితాలు
- ఎక్కువ శాస్త్రీయంగా ఉండుట.
- కొన్ని సందర్భాలలో ఇది ఏకైక పద్ధతి

**ప్రశ్నావళికి, షెడ్యూల్‌కి గల తేడాలు :**

**ప్రశ్నావళి**

- దీనిని పోస్ట్‌ద్వారా పంపడం జరుగుతుంది.
- దీనిలో ప్రశ్నలకు సమాధానాలు రెస్పాండెట్లు చేత మాత్రమే రికార్డు చేయబడతాయి.
- దత్తాంశ సేకరణలో ఇది పరోక్ష పద్ధతి అవుతుంది.
- తక్కువ వ్యయముతో ఈ పద్ధతిలో సమాచారము సేకరించవచ్చు.
- విస్తృత ప్రాంతాల నుండి దత్తాంశాన్ని సేకరించినపుడు ఈ పద్ధతిని పాటిస్తారు.
- ప్రశ్నావళి అందజేయువారు విద్యావంతులైతే ఈ పద్ధతి బాగా అనుకూలంగా ఉంటుంది.

**షెడ్యూలు**

- దీనిని పరిగణకుల సహాయంతో పంపడం జరుగుతుంది.
- దీనిని అనుభవం గల గణకులు నింపుతారు
- దత్తాంశ సేకరణలో ఇది పూర్తిగా ప్రత్యక్ష పద్ధతి అవుతుంది.
- ఈ పద్ధతిలో సమాచార సేకరణకి ఎక్కువ వ్యయం అవుతుంది.
- పరిమితమైన భౌగోళిక ప్రాంతాన్ని మాత్రమే ఆవృతము చేయవలసినపుడు షెడ్యూల్ పద్ధతి సరైనది అవుతుంది.
- షెడ్యూల్ ఇచ్చేవారు విద్యావంతులైనా కాకపోయినా ఈ పద్ధతిని ఉపయోగించవచ్చు.

**వర్గీకరణ ఉద్దేశాలు :**

- పెద్ద పరిమాణంలో గల దత్తాంశమును సంక్షిప్తం చేయడం.
- దత్తాంశానికి గల సంక్లిష్ట గుణమును తొలగించి బోధించడానికి సులభం చేయడం.
- అవసరమైన వివరాలు సరైన పద్ధతిలో అమర్చడం.
- సమరూపాలను, అసమరూపాలను వాటికి గల గుణగణాల ద్వారా వేరు చేయడం.
- కాల శ్రేణులు
- స్థల ఆధార శ్రేణులు
- షరతుల ఆధారంగా శ్రేణులు
- పౌనఃపున్య విభాజన శ్రేణులు
- వ్యక్తిగత శ్రేణులు
- వర్గీకరణ శ్రేణులు
- విచ్ఛిన్న శ్రేణులు
- అవిచ్ఛిన్న శ్రేణులు

**పట్టీకరణ ముఖ్య ఉద్దేశాలు :**

- దత్తాంశమును సూక్ష్మీకరించుట
- దత్తాంశమును పోల్చుట
- దత్తాంశమును గుర్తించుట
- గణాంక ప్రక్రియను సులభము చేయుట
- చలరాశుల ప్రవృత్తిని పెంచుట
- తక్కువ స్థలములో అమర్చుట
- ఎక్కువ సమాచారమును ఇచ్చుట

**పట్టీలోని అంశాలు :**

- పట్టీ నెంబరు



## గణాంక శోధన రకాలు...

- వాస్తవాలను కనుక్కోవచ్చును.
- తులనాత్మక పరిశీలనలకు నిర్ణయాలు తీసుకోవచ్చు.
- తగినరూపంలో దత్తాంశమును సంక్షిప్తం చేసి సమర్పించవచ్చును.
- అంశాలను సులభంగా అద్యయనం చేయుటకు, క్రమంగా అమర్చుటకు.
- దత్తాంశములో ఉన్న చాలా ముఖ్యమైన విషయాలను గుర్తించడం

**దత్తాంశ వర్గీకరణ సూత్రాలు :**

- వర్గీకరణ సమగ్రమైనదిగా ఉండాలి.
- వర్గీకరణ పరస్పరం ప్రత్యేకంగా ఉండాలి.
- వర్గీకరణలో ఒకక్రమం ఉండాలి.
- వర్గీకరణ విచారణ అవసరాలకు అనుకూలంగా ఉండాలి.
- వర్గీకరణ వివరించుటకు అనుకూలంగా ఉండాలి.
- వర్గీకరణ అంశాలు సజాతీయతను అనుసరించి ఉండాలి.

**వర్గీకరణ యందుగల పద్ధతులు :**

- గుణాత్మక వర్గీకరణ
- సాధారణ వర్గీకరణ
- బహుళ వర్గీకరణ
- పరిమాణాత్మక వర్గీకరణ
- భౌగోళిక వర్గీకరణ
- కాలానుగుణమైన వర్గీకరణ

**దత్తాంశ శ్రేణుల రకాలు :**

- సాధారణ శ్రేణులు
- పట్టీ పేరు
- శీర్షిక అమరిక
- స్టబ్స్ విధానము
- అంశాల బోగట్టానిచ్చే భాగం

**ముఖ్య సూచనలు**

- పాదసూచిక
- దత్తాంశ మూలము

**దత్తాంశంను పట్టీలో ఎలా అమర్చాలి?**

- పేజీ పరిమాణానికి సరిపోయేట్లు పట్టీ వ్రాయవలెను.
- పట్టీలో శీర్షికలను స్టబ్స్‌ను ఒక క్రమపద్ధతిలో అమర్చాలి.
- ఆకారక్రమము, కాలక్రమానుసారపద్ధతి, బౌగోళిక పద్ధతి, గుణాత్మక పద్ధతి, పరిమాణాత్మక పద్ధతి
- దత్తాంశ గణన ప్రమాణము స్పష్టముగా నిర్వచించి పట్టీలో రాయాలి.
- అంకెలను దగ్గర సున్నాకు సవరించాలి.
- పట్టీని ఎక్కువ విషయాలతో నింపరాదు.
- దత్తాంశము వర్గీకరణ చేసిన తరువాత అవసరమైతే ఒక చిల్లర వరుస కూడా కల్పించాలి.
- పట్టీలో అమర్చిన విషయాలు ఒక క్రమరూపంలో ఉండాలి.
- అడ్డువరుస నిలువువరుసలను గుర్తించుటకు నెంబర్లు ఇవ్వాలి.
- శాతాలు, అనుపాతాలు తయారుచేసి పట్టీలో సూచిస్తే చాలా బాగుంటుంది.
- అవసరమైనపుడు పాదసూచికలు వ్రాయాలి.

**చిత్రపటాల ఉపయోగాలు, పరిమితులు :**

- గణాంక ఫలితాలను నమ్మకంగా, ఆకర్షణీయంగా సమర్పణ చేయుటకు చిత్రపటాలు చాలా ఉపయోగపడతాయి. చిత్రపటాలను నిర్మించినట్లు అయితే అవి దత్తాంశ ఫలితాలను స్పష్టంగా హృదయానికి హత్తుకునే విధంగా ఉంటాయి.
- ఈ విధంగా చిత్రపటాలు విద్యార్థులకు చాలా బాగా ఉపయోగపడుతాయి.
- చిత్రపటాలు ఎంతో ఆకర్షనీయంగా ఫలితాలను వివరిస్తాయి.
- దత్తాంశమును చాలా సులువుగా అర్థం అయ్యేటట్లు చేస్తాయి.
- చిత్రపటాలు తారతమ్య వివేచనకు సహాయపడును.
- చిత్రపటాలు జ్ఞాపక శక్తిని పెంపొందిస్తాయి.
- చిత్రపటాలు విపులీకరణకు పట్టే కాలమును, శ్రమను తగ్గిస్తాయి.
- చిత్రపటాలు ఎక్కువ విషయాలను తెల్పుతాయి.
- ఆర్థిక గణాంక శాస్త్రములో చిత్రపటాలు ప్రాముఖ్యత వివిధ కోణాలలో అధ్యయనం చేయబడును.

**చిత్రపటాలు రకాలు :**

**ఏక పరిమాణ చిత్రాలు**

- సాధారణ బార్ పటాలు
- ఉప విభాజిత బార్ పటాలు
- బహుళ బార్ పటాలు
- శాతపు బార్ పటాలు
- విచలన బార్ పటాలు

**ద్విపరిమాణ చిత్రాలు :**


- దీర్ఘ చతురస్రాలు
- చతురస్రాలు
- వృత్తాలు, నమూనాలు

**త్రిపరిమాణ చిత్రాలు :**

- ఘనాలు
- స్థూపాలు
- గోళాలు
- పిక్టోగ్రాములు
- కార్టోగ్రాములు

**రేఖా చిత్రీకరణ యొక్క లాభాలు :**

- ప్రజలు తమ దృష్టిని గణాంక వివరాలపైకి మరల్చుటకు రేఖా చిత్రాలు బాగా ఉపయోగపడతాయి.
- రేఖాచిత్రాలు ఆకర్షణీయంగా, ఆసక్తికరంగా ఉంటాయి.
- గణితశాస్త్ర విజ్ఞానం అవసరం లేదు.
- రేఖాచిత్రాలలో దత్తాంశ సమర్పణ చాలా తేలిక
- దత్తాంశమును పోల్చుట చాలా తేలిక
- గణాంక కొలతలను చాలా తేలికగా పొందవచ్చు.
- వదిలివేయబడిన విలువలను అంచనా వేయవచ్చు.
- సగటును ఎంపిక చేయునపుడు పాటించే అంశాలు :
- సగటును ఎంపిక చేయునపుడు గణాంక శోధన ఉద్దేశానికి అనుకూలంగా చేయాలి.
- ఎంపిక చేసిన సగటు దత్తాంశం యొక్క ప్రాథమిక లక్షణాలును తెలియజేయాలి.
- ఉపయోగించే సగటు ఎంపిక దత్తాంశ స్వభావం మీద ఆధారపడి ఉండాలి.
- విస్తృత తరగతుల ద్వారా పౌనఃపున్య విభాజనమును చేయునపుడు మధ్యమం సరైన సగటు కాదు.
- దత్తాంశమును సౌష్టవంగా విభాజనం చేయునపుడు మధ్యమం,బాహుళకంపరస్పరం ఉపయోగించవచ్చు.
- సగటును ఉపయోగించినపుడు వివిధ అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి. దీనిద్వారా ఆర్థిక గణాంకశాస్త్రము పరిపూర్ణతను సాధించును.



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering
College, Angallu

# ఓట్లను ఎలా లెక్కిస్తారు..రౌండ్‌లను ఎలా నిర్ణయిస్తారు..?

## కౌంటింగ్ పైనే ప్రతి ఒక్కరి దృష్టి

పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో
ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసింది ఎన్నికల సంఘం. చీమచిటుక్కుమన్నా సరే ఇట్టే పసిగట్టేలా మూడెంచల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు సహా కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులతో హై సెక్యూరిటీ కొనసాగుతోంది. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌ల లోపల, బయట సీసీ కెమెరాలు అమర్చి ప్రత్యేక నిఘా ఉంచారు. స్ట్రాంగ్ రూంలోకి వెళ్లేందుకు ఓకే ఎంట్రీ, ఎగ్జిట్ ఉండేలా ఏర్పాట్లు చేయడంతోపాటు స్ట్రాంగ్ రూంకు డబుల్ లాక్ సిస్టమ్ పెట్టారు., కౌంటింగ్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత అధికారులు ఓట్ల లెక్కింపులో ప్రతీ అంశాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారు. ఎన్నికల సంఘం నిబంధన మేరకు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలు అవుతుంది. కానీ దీనికోసం ముందు నుంచే కసరత్తు జరుగుతుంది. లెక్కింపునకు 4 గంటలకు ముందు అధికారులు తమ పనుల్లో నిమగ్నమవుతారు. సిబ్బంది తమకు కేటాయించిన లెక్కింపు కేంద్రాలకు ఉదయం 4 గంటలకు వెళ్లాలి. 5 గంటలకు వారికి లెక్కింపు చేయాల్సిన టేబుల్స్ చూపిస్తారు. సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సిబ్బందితో ప్రమాణం కూడా చేయిస్తారు. లెక్కింపులో గోప్యత పాటిస్తామని వారు చెబుతారు. 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మ్మొదలవుతుంది. గం. 8.30ల వరకూ ఇది కంటిన్యూ అవుతుంది. పోస్టల్ ఓట్లు ఎక్కువ ఉండి సమయం పడితే



ఆ లెక్కింపు కొనసాగిస్తూనే ఈవీఎంల ఓట్ల లెక్కింపు కూడా చేస్తారు. ఒక నిమిషానికి 3 పోస్టల్ బ్యాలెట్‌లు లెక్కిస్తారని అంచనాగా ఉంది.

**రౌండ్లను ఎలా నిర్ణయిస్తారు..?**

నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాలను, వాటి పరిధిలో పోలైన ఓట్లు ప్రాతిపాదికన ఎన్ని రౌండ్‌లు కావాలో నిర్ణయం తీసుకుంటారు. ఒక్కో రౌండ్‌కు 30 నిమిషాల సమయం వరకూ పడుతుంది. 14 %-% 15 టేబుళ్లపై లెక్కింపు చేస్తారు. ఒకసారి మొత్తం టేబుళ్లపై ఉన్న ఇవిఎంల లెక్కింపు పూర్తయితే ఒక రౌండ్ పూర్తయినట్టుగా నిర్ధారిస్తారు.

**వి వి ప్యాట్ స్లిప్పుల లెక్కింపు ఎలా?**

ఓటింగ్ పట్ల విశ్వాసాన్ని మెరుగుపరచడానికి 2013లో ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రైల్ (వి.వి.పి ఏ టి) సిస్టమ్‌ని ఈవీఎం లకు జోడించారు. వి వి పి ఎ టి సిస్టమ్ అభ్యర్థి పేరు, ఎన్నికల చిహ్నాన్ని కలిగి ఉన్న ప్రింటెడ్ పేపర్ స్లిప్‌ను రూపొందిస్తుంది. ఈవీఎంల లెక్కింపు పూర్తయిన అనంతరం వీవీప్యాట్‌ల స్లిప్పుల లెక్కిస్తారు. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల నెంబర్స్‌ను చీటీలపై రాసి లాటరీ తీస్తారు. ఏయే వీవీ ప్యాట్ స్లిప్పులు లెక్కించాలో లాటరీ ద్వారా నిర్ణయం తీసుకుంటారు. ఈవీఎంల లెక్కింపులో వచ్చిన ఓట్లు వివిపిఏటి ల స్లిప్‌ల ఓట్లను చూస్తారు. ఏదైనా వ్యత్యాసం ఉంటే మళ్లీ స్లిప్పులను రెండోసారి లెక్కపెడతారు. ఇలా మూడు సార్లు చేస్తారు. అప్పటికీ తేడా వస్తే స్లిప్పులలోని లెక్కనే పరిగణనలోకి వెళ్తుంది. అయితే ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే.. ఈవీఎంల లెక్కింపుతో అనధికారికంగా ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయో అర్థమవుతుంది. కానీ వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపు పూర్తయ్యే దాకా అధికారికంగా ప్రకటించడం అనేది ఉండదు. ఎన్నికల్లో ఒక రౌండ్ ఫలితాలు ఈసీ అధికారికంగా ప్రకటించాలంటే 30 నుంచి 45 నిమిషాల సమయం పడుతుంది. రౌండ్ పూర్తి అయిన తర్వాత అన్ని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలి. మైక్రో అబ్జార్వర్, కేంద్ర ఎన్నికల పరిశీలకుల సంతకాలు చేయాలి. ఆ తర్వాత ఏవైనా ఈవీఎంలలోని ఓట్లను ఎన్నికల పరిశీలకుడు ఫలితాల రికార్డులతో పరిశీలిస్తారు. ఈవీఎంలలో వచ్చిన ఓట్లు, వీవీ ప్యాట్లలో వచ్చిన ఓట్లు సరిపోవాలి. ఆ తర్వాత ఏజెంట్లు ఎవరికి అభ్యంతరం లేదని చెప్పిన తర్వాత ఆర్వో రౌండ్ ఫలితాలు అధికారికంగా ప్రకటిస్తారు. ఈ ప్రక్రియలో ఏదైనా అభ్యంతరం ఉంటే ఓట్ల లెక్కింపు చాలా ఆలస్యం అవుతుంది.

**ఓట్ల లెక్కింపు ఇలా...**

ఒక్కో ఈవీఎంలో వెయ్యి నుంచి 1200 ఓట్లు ఉంటాయి. రౌండ్ కి 14టేబుల్స్ మీద.. అంటే 14,000 నుంచి 15,000 ఓట్లు తెలుస్తాయి.

లక్ష ఓటర్లు ఉంటే 8 నుంచి 10 రౌండ్లలో ఫలితం వస్తుంది.రెండు లక్షలు ఉంటే 16లేదా 20 రౌండ్లలో ఫలితం వెలువడుతుంది.

భీమిలి, గాజువాక లాంటి మూడు లక్షల ఓట్లు ఓటర్లు ఉన్న చోట 24 రౌండ్లు ఉండచ్చు.

**ఓట్ల లెక్కింపు బాధ్యత ఎవరిది?**

ఒక నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారి బాధ్యత వహిస్తారు. ఇందులో ఓట్ల లెక్కింపు కూడా ఉంటుంది. రిటర్నింగ్ అధికారి ప్రభుత్వ అధికారి లేదా రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి ప్రతి నియోజకవర్గానికి భారత ఎన్నికల సంఘం చేత నామినేట్ చేయబడిన స్థానిక అధికారి అయి ఉంటారు.

**కౌంటింగ్ ఎక్కడ జరుగుతుంది?**

పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి ఓట్లను లెక్కించే స్థలాన్ని రిటర్నింగ్ అధికారి నిర్ణయిస్తారు. కౌంటింగ్ తేదీ, సమయం కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా నిర్ణయించడం జరుగుతుంది. ఆదర్శవంతంగా ఒక నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపును ఒకే చోట చేయాలి. ప్రాధాన్యంగా ఆ నియోజకవర్గంలోని రిటర్నింగ్ అధికారి ప్రధాన కార్యాలయంలో చేయాలి. ఇది రిటర్నింగ్ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించాల్సి ఉంటుందిల. అయితే, ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో సరాసరి 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉంటాయి. ఈ పరిస్థితిలో రిటర్నింగ్ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో వివిధ అసెంబ్లీ సెగ్మెంట్‌లకు ఒకే చోట కానీ, వేర్వేరు స్థానాల్లో కానీ లెక్కింపు జరుగుతుంది.

# అమరావతి సామాగ్రి దొంగలందరి భరతం పట్టడం ఖాయం.జీవీ



వినుకొండ మేజర్‌న్యూస్:రాబోయే కూటమి ప్రభుత్వంలో అమరావతి సామాగ్రి దొంగలందరి భరతం పట్టడం ఖాయమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు.అయిదేళ్లుగా రాజధాని ప్రాంతాన్ని వైకాపా దొంగల ముఠా దోచుకుంటోం దని వాళ్లందరిపై కూటమి ప్రభుత్వం వచ్చాక కఠినచర్యలు తప్పవన్నారాయన. అయిదేళ్లు చంద్రబాబు కష్టపడి ఇటుకాఇటుకా పేర్చితే ఆ కలల నగరాన్ని విధ్వంసం చేయడమే దుర్మార్గం అనుకుంటుంటే ఇప్పుడు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తీరు కసిపోక మసిపూసుకున్నట్లు కనిపిస్తోందని ధ్వజమెత్తారు. ఈ మేరకు బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.కేవలం చంద్రబాబుకి పేరొస్తుందనే ఒకే ఒక్క కారణంతోనే అమరావతి ఉసురు తీసిన అధికార వైకాపా శాశ్వత సమాధికి ఇక్కడి శిథిలా తోనే కట్టడం ఖాయమన్నారు.అది గమనించే ఓటమి అక్కసుతో అమరావతి సామాగ్రిని తరలిస్తు న్నారని జగన్ ప్రభుత్వంపై మండిపడ్డారు.అయిదేళ్లుగా స్థానిక వైకాపా నేతలు ఇసుక,మట్టి,రోడ్లు,గ్రావెల్ తవ్వుకుపోయిన కనీసం అడ్డుకోని ప్రభుత్వం ఇప్పుడు కోట్లాది రూపాయల పైపులు,విద్యుత్ వైర్లు ఎత్తుకుపోతుండడం దుర్మార్గం అన్నారాయన.సర్వేలు చెబుతున్న దానికంటే భారీ అధిక్యంతో తెలుగుదేశం కూటమి అధికారంలోకి రాబోతుందని, కనీసం 150నుండి 160 స్థానాలతో ప్రజా ప్రభుత్వ కొలువుదీరుతుందని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.అనంతరం ఇప్పుడు చోద్యం చూస్తున్న ఇదే పోలీసులతో రాజధానిని దోచుకున్న వారందరికీ అరదండాలు వేయించి తీరతామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా మొత్తం తెలుగుదేశం కూటమి క్లీన్‌స్వీప్ చేయనుందని,ఆ సునామీ దెబ్బకు వైకాపా కూకటివేళ్లతో సహా బంగాళాఖాతంలోకి కొట్టుకుపోక తప్పదనీ ఆయన హెచ్చరించారు.అమరావతిలో చేసిన పాపాలకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చెల్లించబోయే మూల్యం అదే అని జీవీ అన్నారు.

# ఇసుక త్రవ్వకాలు జరగకుండా నిరంతర నిఘా

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో
నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో ఇసుక త్రవ్వకాలు జరగకుండా మైనింగ్, రెవెన్యూ, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు.

బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులతో కలసి గౌరవ సుప్రీం కోర్టు జారీచేసిన ఆదేశాల మేరకు తాడేపల్లి, కొల్లిపర మండలాల్లోని ఇసుక రీచ్ లను తనిఖీ చేశారు. మొదటగా కొల్లిపర మండలంలోని బొమ్మువానిపాలెం 14, 15 ఇసుక రీచ్ లను పరిశీలించడం జరిగింది. అనంతరం మున్నంగి లోని ఇసుక రీచ్ ను, తాడేపల్లి మండలంలోని గుండెమెడ ఇసుక రీచ్ లను పరిశీలించారు. రీచ్‌ల వద్ద 24 గంటలు పర్యవేక్షించెందుకు రెండు షిఫ్ట్ లుగా నియమించిన బృందాల లోని సిబ్బందితో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడారు. ఎట్టి పరిస్థితులోను ఇసుక అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షించాలన్నారు. ఎన్జీటీ నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలతో రీచ్ లలో త్రవ్వకాలు జరగకుండా అనుమతులు పొందిన పరిధిలోనే మాన్యువల్ గా ఇసుక త్రవ్వకాలు జరిగేలా మైనింగ్ శాఖ అధికారులతో పాటు పోలీస్, రెవెన్యూ, శాండ్ కమిటీలోని ఇతర శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా త్రవ్వకాలు జరుగుతున్నట్లు గుర్తించితే వెంటనే పోలీస్ శాఖ అధికారులు కేసులు నమోదు చేసి బాద్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. గౌరవ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కమిటీ అయినందున కమిటీలోని సభ్యులందరూ అత్యంత ప్రాధాన్యత ఇచ్చి జిల్లాలో ఎన్‌జిటి తీర్పునకు విరుద్ధంగా ఇసుక త్రవ్వకాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అక్రమంగా ఇసుక త్రవ్వకాలపై వచ్చే ఫిర్యాదులపై కమిటీ సభ్యులందరూ క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి నిర్దేశించిన ఫార్మేట్ లో నివేదిక ఇవ్వాలన్నారు. అనుమతి పొందిన ఇసుక రీచ్ లతో పాటు ఇతర ప్రాంతాల్లోను నిబంధనలకు విరుద్ధంగా ఇసుక త్రవ్వకాలు జరగకుండా పోలీస్, రెవెన్యూ, మైనింగ్, రవాణా, ఇతర శాఖల అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు.

ఇసుక రీచ్ తనిఖీ కార్యక్రమంలో గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీకర్, తనిఖీలలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ కన్వీనర్ మైనింగ్ శాఖ డీడీ చంద్రశేఖర్, జిల్లా ఎస్‌ఈబి అదనపు సూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయితీ అధికారి శ్రీదేవి, భూగర్భజలవనరుల శాఖ డిప్యూటీ డైరక్టర్ వందనం, ఎన్విరాల్మెంట్ ఇంజనీరు నారాయణ, జిల్లా ఉప రవాణా కమిషనర్ కరీం, ఆర్ డబ్ల్యు ఎస్ ఈఈ కళ్యాణ చక్రవర్తి, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో భారీ బందోబస్తు

## స్పెషల్ ఎస్పీ సురేశ్ బాబు

పల్నాడు జిల్లా క్రైమ్ మేజర్‌న్యూస్: నరసరావుపేటలో భారీ బందోబస్తు ఏర్పాటుచేశామని స్పెషల్ ఎస్పీ సురేశ్ బాబు అన్నారు. పట్టణంలో కేంద్ర బలగాలతో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌లో స్పెషల్ ఎస్పీ సురేశ్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ జూన్ 4న జరిగే కౌంటింగ్ సమయంలో ఘర్షణల నివారణకు పోలీసుల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. కౌంటింగ్ సమయంలో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

